ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రు. న.పై.		రు. న.పై.
సంవత్సర చందా	28 00	3 మాసముల చందా	7 00
6 మాసముల చందా	14 00	నెల చందా పోస్టుద్వారా	2 50

నెలచందా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని లోకలుగా 2 40
నిత్యప్రతి పాదాదినాల్లో 0.07న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

Regd. No. M 111

సంపుటం 46

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

320760

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
513 ESPLANADE, MADRAS-1

మంగళవారం 10-11-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ద్వితీయప్రణాళిక మొత్తం పెంచాలని ఆంధ్రప్రభుత్వ అభ్యర్థన

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎక్కువ ఖర్చు చేయాలని ప్రయత్నం

ఈ 19-న ఢిల్లీతో చర్చలకు ఆర్థికమంత్రి ప్రధాన కార్యదర్శి ప్రయాణం

హైదరాబాద్, నవంబరు 9: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణమునకుగాను ఇచ్చే మొత్తమును 1960-61 లో బాగా పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రణాళికా సంఘమును కోరుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారిత్యా తెలుస్తోంది.

రాష్ట్రమంత్రివర్గం నవంబరు 13 వ తేదీన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరం అమలు జరగవలసిన కార్యక్రమములను నిర్ణయించే నిమిత్తం సమావేశమౌతుంది.

1960-61 సంవత్సరంలో కార్యక్రమాలను ప్రణాళికాసంఘంతో సంప్రదించి ఖరారుచేసుటకే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధివర్గం ఒకటి నవంబరు 19 తేదీన బయలుదేరి ఢిల్లీ వెడతారు. ఈ ప్రతినిధివర్గంలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి మరికొందరు వుండగలరని తెలుస్తున్నది. ప్రణాళికాసంఘంతో చర్చలు 20, 21, 23 తేదీలలో జరుగుతాయి. మొదటి రోజున ప్రణాళికకు కావలసిన సాధన సంపత్తిగూర్చి అతిరుథాత కార్యక్రమాలుగూర్చి చర్చ జరుగుతుంది.

నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద ఎక్కువ ఖర్చుచేపేందుకువీలుగా ప్రణాళికా వ్యయపరిమితిని పెంచే విషయం ఢిల్లీ చర్చలలో ప్రధానాంశము కాగలదు.

ద్వితీయ ప్రణాళికక్రింద ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రు 175 కోట్లు ఏర్పాటుచేశారు. ఇందులో వర్షసూచన సంవత్సరాంతమునకు రు 132 కోట్లు ఖర్చు అవుతాయి. అందువలన ఆఖరు సంవత్సరం రు 43 కోట్ల ఖర్చును ఏర్పాట్లు జరుగవలసి వుంది. కాని రాష్ట్రప్రభుత్వం పరిమితిని పెంచాలని కోరుతున్నారు. ఈ సంవత్సర కార్యక్రమాలకు రు 42 కోట్లు ఖర్చుఅవుతుంది.

నాగార్జునసాగర్ ప్రాజక్టుకు ప్రణాళికా సంఘం ద్వితీయ ప్రణాళిక క్రింద రు 85 కోట్లు కేటాయించి వున్నారు. సంవత్సరానికి రు 7 కోట్లవరకు ఖర్చు పెట్టగల యంత్రాంతం ఈ అయిదేళ్ళలో ఎప్పుడైనందున ఇంకా ఎక్కువ మొత్తం కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నారు. పాలీనా కేటాయింపును పదికోట్ల వరకైనా పెంచితే తప్ప ప్రాజక్టు నిర్మాణం అనుకున్న ప్రకారం 1962-63 నాటికి పూర్తికాదని రాష్ట్ర ప్రభుత్వమును, ప్రాజక్టుని వ్యాహకమండలి పదే పదే చెపుతూ వచ్చారు.

తృతీయ ప్రణాళిక గూర్చిన చర్చ ఫిబ్రవరిలో జరుగవచ్చును. వర్కింగ్ గ్రూపులు తయారుచేసిన రు 485 కోట్ల తృతీయ ప్రణాళిక ముసాయిదా ప్రస్తుతం అఖిలపక్ష సలహా సంఘం వారి పరిశీలనలో వుంది.

లాడ్జిగుమాస్తా హత్య

విజయవాడలో దురంతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 9: గాంధీనగరం ప్రాంతంలోని వసంతా లాడ్జి గుమాస్తా కె. రామమోహన్ రావును ఆ లాడ్జి భవనం మూడో అంతస్తులో ఎవరో హత్య చేశారు. నేటి ఉదయం ఈ దురంతం బయటపడినది, రామమోహనరావు వయస్సు 25 సంవత్సరాలుంటుంది. తాలూకా పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కామేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

ఏలూరు పురపాలక సంఘం

ఉపాధ్యక్షుని ఎన్నిక

ఏలూరు, నవంబరు 6: ఏలూరు పురపాలక సంఘం అధ్యక్షుడుగా శ్రీ రంభా వెంకటప్పయ్య ఎన్నికైనారు. నిన్న సాయంకాలం పురపాలక సంఘ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. శ్రీ దామరాజు వెంకటరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీ వెంకటప్పయ్య 18 వోట్లూ, వారితో పోటీచేసిన శ్రీ కొమ్మూరి రామచంద్రరావుకు 12 వోట్లూ వచ్చినవి. (స్వ. వి.)

అజయ్‌ఘోష్ బొమ్మ దహనం

కమ్యూనిస్టుపార్టీ వైఖరిపట్ల మూర్షిదాబాద్ పౌరుల ఆగ్రహం

హైదరాబాద్, నవంబరు 9: నిన్న సాయంత్రం పోలీసులాజ్ఞకు విరుద్ధంగా మూర్షిదాబాదు పౌరులు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ ప్రతిమను తయారు చేసి తగులపెట్టారు.

ఈ దహన సంస్కారానికి పూర్వం అజయ్‌ఘోష్ ప్రతిమను చావు మేళంతోనూ "అజయ్‌ఘోష్ ముర్దాబాద్" "కమ్యూనిస్టుపార్టీ ముర్దాబాద్" అనే నినాదాలతో ఊరేగించారు. ఉత్తర సరిహద్దుల్లో చైనావారి అతిక్రమణపట్ల కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న దృక్పథమునకు మూర్షిదాబాద్ పౌరులు తీవ్రస్థాయిలో అసమ్మతి ప్రకటించారు.

ములుగు సమితి

వరంగల్లు, నవంబరు 7: ములుగు బ్లాక్ పంచాయతీ సమితికి జిల్లా కలెక్టరు శ్రీ మొహిదీన్ బీన్ చబీర్ నిన్న ప్రారంభం చేస్తూ జిల్లాలో మొత్తం 5 వేల వ. మై. ప్రాంతం పంచాయతీ సమితుల ఆధ్యర్యాన వచ్చింది. ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు పరచడానికి అధ్యక్షులు, సభ్యులు, ఐక్యతతో కృషి చేయాలని కోరారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ జి. యల్. పాల్ స్వాగతమిచ్చారు. అధ్యక్షులు శ్రీ కృష్ణ మాట్లాడారు. శ్రీ సంపయ్య, శ్రీ రాఘవయ్య, సమితి సభ్యులను అభినందించారు.

సిమెంటు కార్మికులకు రెట్టింపు జీతాలు

వేతనసంఘం సిఫారసు: ప్రభుత్వానికి నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, నవంబరు 9: దేశంలో సిమెంటుకంపెనీలలో కార్మికుల ప్రాతిపదిక వేతనాలను రెట్టింపుచేస్తూ, సిమెంటు పరిశ్రమ వేతన నిర్ణాయకసంఘం ప్రభుత్వానికి సిఫారసుచేసినట్లు తెలిసింది. చాలా కంపెనీలలో ప్రాతిపదిక వేతనం నెలకు రు 26 లుగా ఉంది. ఈ సంఘం సిఫార్సుల ప్రకారం ఇది రు 52 అవుతుంది.

గుజరాత్ సిమెంటు కంపెనీ కార్మికులకు నెలకు రు 94, సౌరాష్ట్ర కంపెనీల కార్మికులకు నెలకు రు 104 లు కనీస వేతన మివ్వాలని సూచించింది.

ఈ సంఘం సిఫార్సుచేసిన మొత్తం జీతంలో రు 52 లు చేపక్, రు 31-50 కరువుభత్యం, రు 7-50 ఇంటి అద్దె, రు 3 ఇతర సౌకర్యాలు— ఇస్తున్నట్లు విభజించి చూపవచ్చునని నివేదికలో పేర్కొన్నది. సౌరాష్ట్ర గుజరాత్ లలో కార్మికులకు 38-50 కరువుభత్యం నిర్ణయించింది.

వేతన సంఘం, పరిశ్రమలలో పని చేసే అన్నిరకాల ఉద్యోగులకు వర్తించేట్లు నివేదిక తయారుచేసింది.

మామూలు కార్మికులందరికీ ఇచ్చే పద్ధతిలోనే కాంట్రాక్టు కార్మికులకు కూడా వేతనాలు, కరువుభత్యం, సెలవు, వైద్యసౌకర్యాలు, పనిగంటల పరిమితి సౌకర్యం వంటివన్నీ ఇవ్వాలి. 1960 జనవరినుంచీ ఈ సిఫార్సులను అమలు జరిపించవలసినదిగా నివేదికలో సూచించింది.

మంచిర్యాల, పాత్నా, పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలు స్థిరపడిన తరువాత తన సిఫార్సులను వాటికి వర్తింపచేయవలసినదిగా ఈ సంఘం సూచించింది.

కొత్తగా యేర్పడే సిమెంట్ ఫ్యాక్టరీలకు—అవి యేర్పడిన నాటినుంచి 18 నెలలదాకా తన సిఫార్సులను వర్తింపచేయరాదని ఈ సంఘం సూచించింది. అయితే ఆ 18 నెలల్లో కూడా, సిమెంట్ ఫ్యాక్టరీలు మామూలుగా ఇచ్చే కనీస వేతనం, కరువుభత్యం వంటివాటిలో నూటికి 75 వంతులు కొత్త ఫ్యాక్టరీలు కూడా కార్మికులకూ, ఉద్యోగులకూ ఇవ్వాలి.

తాము నిర్ణయించిన వేతనాలను నెల్లింపగల తాహత్తు సిమెంటు కంపెనీలకు ఉందని, అయితే సిమెంటు కనిష్ఠధర కొంత పెంచాల్సి ఉంటుందని వేతన సంఘం సూచించింది.

టన్ను ఒకటి రు 1 చొప్పున పెంచవచ్చుననికూడా ఈ సంఘం అభిప్రాయ పడింది.

మానవుడి అంతరిక్ష యాత్రకు సన్నాహం: రష్యా కృషి.

ప్రత్యేక ఆహార మండలం ఆంధ్రకు ప్రయోజనకరం

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ వివరణ

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

కాకినాడ, నవంబరు 9: ఆహారధాన్యాల విషయంలో ఆంధ్ర మిగులు ప్రాంతమైన మాట నిజమే. అయితే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఆహార మండలాన్ని యేర్పాటుచేస్తేనే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది; ఇప్పటికంటే ఎక్కువగా ఆహారధాన్యాలు పండించేందుకు దోహద పడుతుంది కూడానని గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ పత్రికల విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

గవర్నరు శ్రీ సచార్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు. పామర్రు కోట సేవకుపద్దజిల్లాకలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి తదితర అధికారులు స్వాగతంచెప్పారు. పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. అప్పారావు పూలదండవేసి స్వాగతం చెప్పారు. రహదారి బలగాలాలో నేటి ఉదయం విజ్ఞప్తులను గవర్నరు స్వీకరించారు.

ఉత్పత్తిదార్లకూ, వాడకందార్లకూ ప్రయోజనకరంగా ఉండేట్లు ధాన్యానికి కేంద్రప్రభుత్వం ధరలు నిర్ణయిస్తుందనీ, అత్యావసర పరిస్థితులలో ఆదుకోడానికి పరిమితంగా ధాన్య సేకరణ జరుగుతుందనీ పత్రికల విలేఖరులకు గవర్నరు చెప్పారు.

మద్యనిషేధ కార్యక్రమాన్ని అమలు అవలంబరిచే భాధ్యతను పంచాయతీ సమితులకు ఒప్పజెపితే ఇప్పటికంటే కట్టుదిట్టంగా, జయప్రదంగా చట్టం అమలుజరుగుతుందని ఒక విలేఖరి సూచించగా అది రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారమని గవర్నరు అన్నారు. విలేఖరులు చెప్పే సూచనలను మంత్రిమండలికి అందజేస్తామన్నారు. విలేఖరులకు ప్రజలతో ఎప్పుడూ సంబంధం ఉంటుంది. కనుక ప్రజా సంగతి పందర్భాలు తెలుసుకునే దృష్టితో పత్రికల విలేఖరులను కలుసుకుని మాట్లాడే అంశానికి అధిక ప్రాముఖ్యం ఇస్తున్నానని అన్నారు.

ఆహార ధాన్యాల ధరల నిర్ణయం వ్యవహారంలో కేంద్రప్రభుత్వానికీ రాష్ట్ర ప్రభుత్వానికీ అభిప్రాయభేదాలున్నవనే సంగతిని ఒక విలేఖరి ప్రస్తావించగా గవర్నరు ఇట్లా చెప్పారు:

"ఉత్పత్తిదారుల ప్రయోజనాలనూ, వాడకందార్ల ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకుని ధరలను కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇంకాఇంకా ఎక్కువగా ఆహారధాన్యాలను పండించి, తిరుగు ప్రాంతాలకు ఇంకా బాగా సప్లయి చేయించడానికి అనుగుణంగా ఆహార మండలాల పునర్వ్యవస్థీకరణ సమస్యను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తోంది."

ప్రస్తుతం వోటింగ్ విధానంలోని అవకతవకల సంగతి అడుగగా అర్హులయినవారు ఎన్నికయ్యేట్లుచూచే కట్టుబాట్లు జరుగుతాయని గవర్నరు చెప్పారు. ఈ విషయంలో ప్రజలు కూడా శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఆహార ధాన్యాల వాణిజ్యం ప్రభుత్వమే చేస్తే పేదలకు సులభంగా ఆహార ధాన్యాలు అందు. అనీతికి ఆస్కారం లేకుండా పోతుందని ఒక విలేఖరి సూచించారు.

రోడు రవాణాసంస్థ డ్రైవరుపై దౌర్జన్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 9: నిన్న రాత్రి తొమ్మిదిన్నర ప్రాంతంలో అన్సారీ పార్కు చేరువలో రోడ్డు రవాణాసంస్థ బస్సుడ్రైవరు వెంకటపతిమీద ఎవరో కొంతమంది పడి కొట్టారు. వెంకటపతిని ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. ప్రథమచికిత్స చేసి అప్పటికప్పుడే వెంకటపతిని ఇంటికి పంపించేశారు.

పెకింగ్ కొత్తలేఖ

న్యూఢిల్లీ, నవంబరు 9: కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం నుంచి కొత్త లేఖ ఒకటి భారత ప్రభుత్వం విదేశాంగ శాఖకు చేరింది. దానిలోని వివరాలు పరిశీలనలో వున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

కొండ విరిగిపడి 50 మందికి అపాయం

బొంబాయి, నవంబరు 9: నేటి ఉదయం బొంబాయి నగరం ఉత్తర శివార్లలోని ఘట్కోపారా దగ్గర వున్న కొండచరియలో కొంత భాగం విరిగి పడిపోయినది. దాదాపు 50 మంది దీనికింద పడిపుంటారని భావిస్తున్నారు. వీరంతా శవాలకొండను తప్పుతున్నారు. ఈ దుస్సంఘటన జరిగిన గంటసేపటికి సలుగురి శవాలు వైకి తీశారు. గాయాలతో బయటపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు.

భారతభూభాగంనుంచి సేనలు తొలగించాలనిచైనాకు హెచ్చరిక

సరిహద్దులలో స్వల్పమైన మార్పులను చర్చల ద్వారా తెల్పుకోవచ్చుని ఢిల్లీ హితవు

లడక్ సంఘటనపై ఆరోపణలుఖండిస్తూ పెకింగ్‌కు కొత్త లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 9: భారత భూభాగాలనుంచి సాయుధదళాలను ఉపసంహరించుకోవలసిందిగా చైనాప్రభుత్వాన్ని భారతప్రభుత్వం కోరింది. స్వల్ప సరిహద్దువివాదాలను శాంతియుతంగా పరిష్కరించ ప్రయత్నించవలసిందని హితవు చెప్పింది.

నవంబరు 4 వ తేదీన ఢిల్లీలోని చైనా రాయబారి ద్వారా చైనా ప్రభుత్వానికి భారతప్రభుత్వం ఒక లేఖ పంపుతూ అక్టోబరు 20, 21 తేదీలలో లడక్‌లో జరిగిన దురంతంపై పెకింగ్ కథనం అబద్ధాలపుట్ట అని చైనా భూభాగంలో కాల్పులు జరిగినవన్న వాదనకూడా పూర్తిగా నిరాధారమైనదని నిస్సందేహంగా చేసింది. భారత్ లేఖను నేడే విడుదలచేశారు.

1935 లో మన్‌పావో ప్రచురించిన కొత్త చైనా పటంలో కూడా 21 వ తేదీన సంఘర్షణ జరిగిన ప్రాంతం భారత భూభాగంగా పేర్కొన్న సంగతిని భారతి ప్రభుత్వం తన లేఖలో జ్ఞాపకం చేసింది.

"సంఘర్షణ జరిగిన ప్రాంతం భారతి భూభాగమే కాదు. భారత సరిహద్దుకు చాలా ఈవల వున్నది. ఇన్నిసంవత్సరాలూ టిబెట్-లడక్ సరిహద్దు "సమస్య" గురించి చైనా ప్రస్తావించనే లేదు. భారతదేశ పటాలబట్టీ, భారత ప్రభుత్వం తీరవున చేసిన ప్రకటనలబట్టి ఆ ప్రాంతి మెక్కడిదో చైనా ప్రభుత్వానికి బాగా తెలిసి వుండాలి" అని కేంద్ర ప్రభుత్వం తన తాజా లేఖలో పేర్కొన్నది.

లడక్ మండలంలోకాని, వేరొక ప్రాంతంలోకాని సంప్రదాయసిద్ధంగా భారతి అంతర్భాగమైన ప్రాంతాలను చైనా ప్రాంతాలుగా చూపితే ఆ సరిహద్దులను తాము గుర్తించేదీ లేదని భారతి ప్రభుత్వం స్పష్టంగా చెప్పివేసింది.

భారతి తన దృఢ విధానానికి అనుగుణంగా అన్ని వివాదాలను శాంతి పూర్వకంగా పరిష్కరించడానికి ఇకముందు కూడా కృషి చెయ్యగలదని, అయితే దురాక్రమణ జరిగినట్లయితే భారతీయులు తమ సరిహద్దులను రక్షించుకోవేందుకు తమకు అందుబాటులోవున్న అన్ని మార్గాలలోను దుర్భేద్యతను ప్రతిఘటించి తీరుతారని, ఇందుకొక తిరుగులేదని పెకింగ్‌కు ఢిల్లీ విశదంచేసింది.

సామ్రాజ్యవాదుల ధోరణి

పూర్వం చైనా, భారత దేశాలపట్ల సామ్రాజ్యవాదరాజ్యాలు అనుసరించిన వైఖరి జ్ఞప్తికి తెచ్చే విపరీత ధోరణిని ఇప్పుడు చైనా తీసుకోవటం ప్రదర్శిస్తున్నదని భారత్ విమర్శించింది. చైనా సాయుధదళాలు భారతి సరిహద్దులను దాటి వచ్చి దాడి చెయ్యడం, సరిహద్దులో అనేకచోట్ల కయ్యానికి కాలుగుమ్మడం, దురుసుగా వ్యవహరించడం, మీదుమిక్కిలి విపరీతప్రచారానికి ఒడిగట్టడం బూజుపట్టిన సామ్రాజ్యతత్వానికి చిహ్నాలన్నది.

పటాపంచలైన పంచశీల

చైనా ప్రభుత్వం పంచశీలను పటాపంచలు చేసినందుకు, బాండుంగ్ మహాసభలక్ష్యాలను బూడిదపాలుచేసినందుకు భారతి ప్రభుత్వం విచారం ప్రకటించింది.

(4 వ పేజీ చూడుము)

భాయీ సాబ్

"ఇది ఆడవాళ్ల పెట్టె: అయితే దీనిలో ఆడవాళ్లను ఎక్కించవద్దు - అల్లరి మూకతరుచూ ఇందులోకే వస్తుంటుంది."

తగాదా పరిష్కారానికి శ్రీకృశ్చేవ్ తోడ్పాటు

శక్తికొలదీ కృషి చేస్తానని హామీ: మాస్కో విందులో భారత విలేఖరితో సంభాషణ

మాస్కో, నవంబరు 8: చైనా-భారతసరిహద్దు వివాదపరిష్కారానికి తాను శక్తికొలది ప్రయత్నించగలనని సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ గత రాత్రి ఇక్కడ ఒక భారతీయ విలేఖరితో చెప్పారు. సోవియట్ రష్యా అక్టోబరు విప్లవం 42 వ వార్షికోత్సవం సందర్భంలో తాను ఏర్పాటుచేసిన విందులో ఈ సంగతి వెల్లడించారు.

బ్రహ్మాండమైన క్రెమిన్ భవనంలో జరిగిన ఈ విందులో 2000 మంది అతిథులు పాల్గొన్నారు. ఈ విందులో నృత్యాలు జరిగాయి. ఈ నృత్యాల మధ్యలో మధ్యలో శ్రీ కృశ్చేవ్ భారతి పత్రికా విలేఖరితో క్లుప్తంగా మాట్లాడారు. ఇతర విదేశ పత్రికా విలేకరులతో కూడా రష్యా ప్రధాని మాట్లాడుతూ "వివాదాస్పదమైన ఆసరిహద్దు ప్రాంతాల నిర్జన ప్రదేశాలు" అని కూడా అన్నారు.

భారతి - చైనా సరిహద్దులు యుద్ధతంత్రం దృష్ట్యా కీలకమైనవి, ప్రత్యేక ప్రాధాన్యతను కలిగివున్నవేమో అని ఒక విలేకరి వ్యాఖ్యానించగా శ్రీ కృశ్చేవ్ ఆ అభిప్రాయాన్ని నిరాకరిస్తూ ఇలా అన్నారు:

"అధునిక మైన ఆయుధాల దృష్ట్యా చూస్తే వినికిగల కీలకమైన ప్రాధాన్యమేమివుంది? ఒక సైన్యాధిపతికి ఏ పరిస్థితులపైనా విపరీతంగా ఆలోచించండి. అందులో ఆయువ తప్పకుండా ఏదో ఒక రకమైన కీలకం, వ్యూహం రీత్యా ప్రాధాన్యతప్పక కనవస్తుంది. అందువల్లనే

(5 వ పేజీ చూడుము)

ఆరోగ్యమే మహాభాగ్యము

తాము, యింత బలహీనతతో బాధపడేవేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కొంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును పొందదలచినచో, ఫల, పుష్ప, రసములతోను మూలికౌషధములతోను, తయారైన "నెర్విటాల్" ఒక సీసాను వాడండి. సీసాఖరీదు రు.5-75 మాత్రమే. నూటికే నూరుపాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొంది వున్నది.

ఫోన్: 818. ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

లలిత రోస్ దర్బార్
అగరు వత్తులు
సువాసనకు ప్రఖ్యాతిగాంచినవి

ఎస్. కే. సుబ్బయ్యచెట్టి & సన్సు, బెంగుళూరు-2.

పార్వతీపురము మున్సిపాలిటీ

(శ్రీకాకుళం జిల్లా)

నవరణ కాబడిన 1920 వ సంవత్సరపు మద్రాసుజిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 78 క్రింద జారీ చేయబడిన

నోటీసు

తే 29-10-1959 దీన సెం 40 రు గల స్పెషల్ ఆఫీసరుగారి తీర్మానము

సవరణ కాబడిన 1920 వ సంవత్సరపు మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 868 క్రింద ప్రభుత్వమువారి Ms నెం 2324 L. A. తే 24.9 59 దినగల ఆర్డరులో పార్వతీపురము మునిసిపాలిటికి నియమింపబడిన స్పెషల్ ఆఫీసరుగారు పదరు చట్టముయొక్క సెక్షను 868 (3) ద్వారా సంక్రమించిన అధికారమును వెలాయించుచూ, పార్వతీపురం మునిసిపాలిటీ పరిహద్దులలో యీ దిగువ నుదహరించిన పన్నులు తే 1-10-59 దీ నుండి విధింపబడి వసూలు చేయబడునని తీర్మానించిరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ నోటీసు ప్రచురింపబడిన తేదీ లగాయితు నెలదినములలోగా వచ్చిన అక్షేపణలు స్పెషల్ ఆఫీసరుగారిచే విచారింపబడును.

సవరణ గాబడిన 1920 వ సంవత్సరపు మద్రాసుజిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 81 క్రింద, సదరు చట్టము లేక ఏ యితర చట్టము క్రింద గాని మినహాయింపబడిన కట్టడములు. భూములు గాక పార్వతీపురం మునిసిపల్ పరిహద్దులలో నున్న తిరితిరి అన్ని కట్టడములు మరియు భూములపై వాటి వాటి పొంబత్సరికపు విలువ (Annual Value) మరియు మూలధనపు విలువ (Capital Value) ల నాధారము చేసికొని ఆస్తిపన్ను యీ దిగువ చూపిన రెట్లప్రకారము తే 1-10-59 దీ నుండి అర్ధ సంవత్సరపు పన్నుగా విధింపబడును. ఆస్తిపన్ను యీ దిగువ కనబరచిన భాగములను వాని ఎదుట కనబరిచిన రెట్లను కలిగియుండును.

ది 1-10-59 లగాయితు ప్రతి అర్ధసంవత్సరమునకు విధింపబడు రెట్లు :

ఆస్తి పన్ను తరగతి (ప్రాపర్టీ టేక్సు)	కట్టడములు, కట్టడములచే ఆక్రమించబడిన లేక చేరియున్న భూములు	వ్యవసాయపు పనులకు మాత్రమే ఉపయోగింపబడు భూములు	వ్యవసాయపు పనులకు మాత్రమే వాడబడునట్టియు, కట్టడముచే ఆక్రమించక లేక చేరియుండక / సంబంధించి యుండని భూములు
	శె॥ 81 (1) & (2)	శె॥81(1)&(4)	శె॥ 81 (1) & (3)
(1) సాధారణ కార్యములకొరకు (శె॥ 81 (1)(a)	సం॥ వారీ విలువపై (Annual value) 100కి రు. 5 చొ॥న.	సం॥వారీ విలువపై 100 కి రు. 4 చొ॥న	మూలధనపు కిమ్మత్తు (Capital value) లో 100 కి రు. 0-25 చొ॥న
(2) నీటి మరియు మురుగు కాలువల పన్ను (శె॥ 81 (1)(b)	సం॥ వారీ విలువపై 100కిరు.1-75చొ॥న	లేదు	మూలధనపు కిమ్మత్తు (Capital value) లో 100 కి రు 0.10న.పై.చొ॥న
(3) దీపపు పన్ను (శె॥ 81 (1)(c)	సం॥వారీ విలువపై 100కిరు.1-50చొ॥న	లేదు	మూలధనపు కిమ్మత్తు (Capital value) లో 100 కి రు0-10న.పై.చొ॥న
(4) దొడ్డి పన్ను (శె॥ 81 (1)(d)	సం॥వారీ విలువపై 100 కి రు. 1 చొ॥న	లేదు	మూలధనపు కిమ్మత్తు (Capital value) లో 100 కి రు0-10న.పై.చొ॥న

మరియు 1958 వ సంవత్సరం XIII వ ఆక్టు ప్రకారము ఆస్తిపన్నుమీద పర్చార్జి విధింపబడును.

పైన విధింపబడిన నీటి మరియు మురుగుకాలువల పన్నులో 5/7 వ వంతు నీటిపన్నుల విషయమై, మిగతా వంతు మురుగుకాలువల పనులకు కేటాయింపదమైనది. ఆస్తిపన్నుమీద ప్రతి పూర్తి రూపాయికి మూడు నయాపైసలు చొ॥న పై ప్రత్యేకపన్ను వసూలు చేయబడును.

మినహాయింపు:—ఆస్తి పన్ను నిర్ణయింపబడిన ఏ యితర కట్టడముగాని లేక ఏ యితర భూమిగాని లేవట్టియు, మరియు వృత్తి పన్ను లేక ఇన్‌కంటాక్సు విధింపుకు బాధ్యత లేనట్టి హక్కుదారునియొక్క కట్టడము లేక భూమిపాలు సరి విలువ (annual value) రు 6-00 లకు మించకుండ యున్న అట్టివానికి ఆస్తి పన్ను (Property tax) విధింపబడును.

(బి) సవరణ కాబడిన 1920 వ సంవత్సరపు జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 98 ను పురస్కరించుకొని ప్రతి అర్ధసంవత్సరమునకు వృత్తి పన్ను. పార్వతీపురం మునిసిపల్ ఏరియాలో వృత్తులు, వ్యాపారములు చేయువారి మీదనున్నూ, కంపెనీలమీదనున్నూ యీ దిగువ రెట్లు ప్రకారం విధించడమగును.

ది 1-10-59 తేదీ నుండి ప్రతి అర్ధసంవత్సరమునకు విధింపబడు రెట్లు :

తరగతి	అర్ధసంవత్సరమునకు రాబడి	అర్ధసంవత్సరమునకు పన్ను
I.	రు 15,000 లకు మించిన ఆదాయము.	రు 125.00
II.	రు 12,000 లకు మించి రు 15,000 లకు మించని ఆదాయము.	రు 100.00
III.	రు 9,000 ,, ,, రు 12,000	రు 75.00
IV.	రు 6,000 ,, ,, రు 9,000	రు 50 00
V.	రు 4,800 ,, ,, రు 6,000	రు 25 00
VI.	రు 3,000 ,, ,, రు 4,800	రు 12.00
VII.	రు 1,800 ,, ,, రు 3,000	రు 6.00
VIII.	రు 1,200 ,, ,, రు 1,800	రు 4.00
XI.	రు 600 ,, ,, రు 1,200	రు 2.00
X.	రు 300 ,, ,, రు 600	రు 1.00

(సి) వాహనములు, జంతువుల పన్ను:—

సవరణ కాబడిన 1920 వ సంవత్సరపు మదరాసు జిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 98 ననుసరించి సదరు చట్టమునందలి IV వ షెడ్యూలు 20 వ రూలులో సూచించిన వాహనములు మరియు జంతువులమీద పార్వతీపురం మునిసిపాలిటీ పరిహద్దులలో వుపయోగించినను, వుంచుకొనినను ప్రతి అర్ధసంవత్సరమునకు యీ క్రింది రెట్లు చొ॥న పన్ను విధింపబడును.

తే 1-10-59 దీ లగాయితు ప్రతి అర్ధ సంవత్సరమునకు విధింపబడు రెట్లు.

వరుస నెంబరు.	వాహనము లేక జంతువుల వివరము.	అర్ధ సంవత్సరమునకు పన్ను.
1.	ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన స్ప్రింగులు లేక స్ప్రింగులవలె పనిచేయు సాధనములుగల ప్రతి నాల్గు చక్రముల బండికి.....	రూ. న.పై 10-00
2.	ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన స్ప్రింగులు లేక స్ప్రింగులవలె పనిచేయు సాధనములుగల ప్రతి రెండు చక్రముల బండికి.....	8-00
3.	ప్రతి సైకిలుకు లేక త్రైచక్రికలుకు.....	2-00
4.	పసిపిల్లవాని పెరాంబులేటరు లేక త్రోపుడుబండి కొనటువంటి యితరము బండికి.....	3-00
5.	ప్రతి ఏనుగునకు.....	12-00
6.	ప్రతి బంటెకు.....	6-00
7.	12 శెత్తలకు తగ్గియుండని ప్రతి గుఱ్ఱము లేక కంచరి గాడిదకు.....	3-00
8.	12 శెత్తలకు లోపలనుండు ప్రతి గుఱ్ఱము లేక కంచరి గాడిదకు.....	1 00
9.	ప్రతి ఎద్దు లేక ఆబోతుకు.....	0-50
10.	ప్రతి దున్నపోతుకు.....	0-50
11.	ప్రతి గాడిదకు.....	0-25
12	ప్రతి నుక్కకు.....	0-25
13.	ప్రతి పందికి.....	0-25
14.	ప్రతి మేకకు.....	0-25

(డి) బండ్లు:—

సవరణ కాబడిన 1920 వ సంవత్సరపు మదరాసుజిల్లా మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 105 ప్రకారం మునిసిపల్ ఏరియాలో నుపయోగించు లేక ఉంచుకొను ప్రతి బండికి 1-10-59 తేదీనుండి అర్ధ సంవత్సరమునకు రు 2-00 చొ॥న పన్ను విధింపబడును.

పార్వతీపురం,
తేది 29-10-1959.

స్పెషలు ఆఫీసరు
పార్వతీపురం మునిసిపాలిటీ.

వాస్తవ పరిస్థితులను బట్టి ప్రణాళిక

భారతకు శ్రీ నార్మన్ కిప్పింగ్ సలహా

న్యూఢిల్లీ, నవంబరు 6: భారతదేశం తన తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రమాణాన్ని నిర్ణయించుకోటంలో వాస్తవ పరిస్థితులకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని, అంతర్జాతీయ రంగాను, విదేశాలనుంచి సాధనసంపత్తి ఎంత సమకూరుతుందని భారతప్రభుత్వం నిజంగా భావిస్తుందో ప్రణాళికను అంత ప్రమాణంలో నేనిర్ణయించగలదని శ్రీయుత ఆశిస్తున్నామని, బ్రిటిష్ పరిశీలన సమాఖ్య డైరెక్టర్ జనరల్ శ్రీ నార్మన్ కిప్పింగ్ నేడు అన్నారు.

ప్రణాళిక ఈవిధంగా నిర్ణయమైన పక్షానికి పెద్దదిగానే ఉంటుందనికూడా శ్రీ కిప్పింగ్ పత్రికా విలేఖరుల సమావేశంలో తెల్పారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాముఖ్యం వుండే అవకాశం కనిపిస్తున్నందుకు ఆయన సంతోషం ప్రకటించారు.

టెండరు నోటీసు

రాజమండ్రి తాలూకా, చిన్నకొండేపూడి పంచాయితీ ఏరియాలో ఈ దిగువ పనులకు సీలు వేసిన టెండర్లు ప్రసిడెంటుగారిచే ది15-11-59 తేదీ సాయంత్రము 4 గంటలకు తీసుకొనబడును. ఎస్టిమేటు వగైరా యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవలెను.

పని పేరు. ప్రేంచి పైపు లెట్రినులు కట్టుట. ఎస్టిమేటు మొత్తం. రు.9525/-
టెండరు డిపాజిట్టు 480/-

(సం) కొండ్రు వీరన్న,
ప్రసిడెంటు.
చినకొండేపూడిపంచాయితీ, 6-11-59.

చిట్ టెండరు నోటీసు

"మచిలీపట్నము పోర్టులో వార్ఫుకు ఎగువుగా రాతి పేర్పు"నకు గాను సీలు వేసిన టెండర్లను ఆంధ్రప్రదేశ్ స్టేటు పోర్టు ఆఫీసరు 17-11-59 తేదీ సాయంకాలము 3 గంటల వరకు స్వీకరిస్తారు. టెండరు పత్రములను 29-10-59 తేదీ నుంచి 16-11-59 తేదీవరకు ఆఫీసు పని చేయు వేళలలో దరఖాస్తు పైని అమ్మకపుపన్నుతోసహా రూ. 10-20 నయాపైసలు చెల్లించి పొందవచ్చును.
ఎర్నెస్టుమునీ డిపాజిటు ...రూ. 1385

(సం) ఎ. ఎస్. జి. డ్రేన్,
స్టేటు పోర్టు ఆఫీసరు ఇన్‌ఛార్జి.
స్టేటు పోర్టు ఆఫీసు, కాకినాడ.

ఫిలింస్ డివిజన్

వార్తాచిత్ర ప్రదర్శన

ఈవారంలో: దేశరక్షణకు శిక్షణ, మీకు తెలుసా? స్వాతంత్రత్రిరాజ్యానికి యాత్ర, పిల్లలదినము, ఎన్.ఇ.ఎఫ్.ఎ-1, ప్రాథమికవిద్య, యిటీవలి భారత వార్తాచిత్రాలు: సోమ, మంగళ, బుధ, గురు వారములలో సా॥ 6 గంటలకు

పిల్లల థియేటరు (మౌంట్ రోడ్)
ప్రవేశం: 25 న॥ పైలు DA-59/328

భీమవరం మున్సిపాలిటీ

టెండరు నోటీసు

అంచనా మొత్తము రు. 53,550/- లు విలువగల రోడ్డు పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు కమీషనరుగారిచే ది 16-11-1959 వ తేదీ సాయంకాలము గం. 4 ల వరకూ తీసికొనబడును టెండరు డాక్యుమెంట్లు పెట్లు 1 కి రు. 2/-లు వంతున మున్సిపల్ ఇంజనీరు వద్ద చెల్లించి పొందవచ్చును.

ఇందుకూరి సుబ్బరాజు,
మున్సిపల్ కమీషనరు.

మద్రాసు సిటీ సివిల్ కోర్టు
III వ అసిస్టెంటు జడ్జి
O. S. No. 1785/59

వాదులు :- నలువాయిబాలసుబ్రహ్మణ్య శెట్టి అండ్ కంపెనీ.
ప్రతివాదులు :- పేట చితంబరం శెట్టి మరొకరు ప్ర॥వా॥ సుబ్బారావుకు నోటీసు లావాదేవీ తాలూకు రు 3063-93 లకు, ఖర్చులకు, దాఖలుచేసిన పై దావా, విచారణకై 14-11-59వ వాయిదా వేయబడియున్నదని తెలుపడమైనది.
కే.ఎస్. రామరత్నం, వకీలు అడ్వకేటు.

పర్వతారోహణలో బాలిక సాహసం

టెన్‌జింగ్ కుమార్తె రికార్డు

ఖాట్మండు, నవంబరు 7: ఇటీవల ఛోఒయు పర్వతారోహణకు పూనుకున్న మహిళల బృందంతో వెళ్లిన 17 సంవత్సరాల వయస్సుగల బాలిక నీమా (ఎవరెస్టువిజేత టెన్‌జింగ్ కుమార్తె) 22,140 అడుగుల ఎత్తుకు ఎక్కి, బాల పర్వతారోహకులలో కొత్త రికార్డు నెలకొల్పింది.

అక్కడ కుమారి నీమా బృందం నాయకురాలు శ్రీమతి కొగన్ కు వీడ్కోలు చెప్పింది. అటుపై ఆమె 23000 అడుగుల ఎత్తున శిబిరం ఏర్పాటు చేసుకోదానికి బెట్టుకొని, దురదృష్టవశాత్తు వారు తిరిగిరాలేదు. ఈ సందర్భంలో వచ్చినమంచు తుఫానులలో బృందంలోని మరొక సభ్యురాలు, ఇద్దరు షెర్పాలుకూడా దుర్మరణం పాలయ్యారు.

శ్రీమతి కోగన్ వెంట తానూ వెళ్ళాలని నీమా అనుకున్నది కానీ, వాతావరణం ఎంతో ప్రతికూలంగా ఉన్నందువల్ల అందుకు ఆమె అంగీకరించలేదు. ఈ బృందం 22,440 అడుగుల ఎత్తున ఏర్పాటుచేసుకున్న శిబిరానికి నీమాతో పాటు ఆమె బంధువు దూమాకూడా వచ్చింది. వయస్సు 24 సంవత్సరాలు.

రెండు రోజుల క్రితం బృందంలోని మిగతా సభ్యులతో కలిసి నీమా తిరిగి వచ్చింది. శిబిరం తిరిగి వస్తుండగా పెద్ద పెద్ద కొండరాళ్ళు విరిగి పడ్డాయి. 10 ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఒక్కసారి వస్తే ఎంత ధ్వని అవుతుందో ఒక్కసారి విరిగి క్రిందపడినప్పుడు అంత ధ్వని అయిందట. వాటికి కొన్ని గజాల దూరంలో వీరు మృత్యుముఖం నుంచి తిప్పించుకున్నారు.

టెన్‌జింగ్ కుమార్తెలు నీమా, పెంపేం, మేనకోడలు డోమా పర్వతారోహణకు పూనుకు నేముందు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వారికి ఆశీర్వచనాలు పంపారని ఇప్పుడు తెలిసింది.

గౌరీశంకర్ ఆరోహకుల జాడలేదు

నేపాల్ విమానం అన్వేషణ —విఫలం

ఖాట్మండు, నవంబరు 7: మూడు వారాలక్రిందట అదృశ్యమైన జపాన్ బృందం జాడ తెలుసుకొనే ప్రయత్నంలో నేపాల్ విమాన సంస్థకు చెందిన డకోటావిమానం ఈ రోజు అపరాహ్ణం 20 నిమిషాలసేపు గౌరీశంకర్ పర్వతంచుట్టి తిరిగినది. కాని వారి ఆచూకీఏమీ తెలియలేదు.

గౌరీశంకర్ శిఖరారోహకవర్గం 19 వేల అడుగులఎత్తున నెలకొల్పిన ప్రధాన కేంద్రం విమానంలో నివారికి కనుపించినది. ఆ విమానంలో నేపాల్ కమ్యూనికేషన్స్ శాఖమంత్రి శ్రీ గణేశ్ మన్ సింగ్, ఆయన సతీమణి కూడా ఉన్నారు.

ఆ సర్దంవారి జాడ తెలుసుకొనడానికి ప్రయత్నించమని నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా సరిహద్దు రక్షణ కేంద్రాలు అన్నిటికి ఉత్తర్వు చేశారు.

గౌరీశంకర్ పర్వతంవద్ద ఉన్న చిమ్మాకోట్టీ గ్రామం చుట్టుప్రక్కల అన్ని ప్రాంతాలనుంచి స్థానికులు అన్వేషణ సాగించాలని కూడా ఉత్తర్వు చేశారు.

అదృశ్యమైన పర్వతారోహకవర్గంలో 52 మంది ఉన్నారు.

వారిజాడ తెలుసుకొనడానికి ఒక వర్గాన్ని పంపమని నేపాల్ ప్రభుత్వాన్ని అర్థించడానికి పుకుఓకా విశ్వవిద్యాలయం (జపాన్) నేడు నిశ్చయించినదని టోకియోనుంచి వచ్చినవార్తలో ఉన్నది. గౌరీశంకర్ మీదుగా విమానం వెళ్ళడానికి అయ్యే ఖర్చు భరించడానికికూడా ఈవిశ్వవిద్యాలయం నిశ్చయించినది.

జునాగఢ్ నవాబ్ మృతి

కరాచీ, నవంబరు 7: కథియవార్ సంస్థానాలలో ఒక సంస్థానానికి పూర్వం అధిపతిగా ఉన్న జునాగడ్ నవాబ్ నిన్న సాయంత్రం గుండె జబ్బుతో మరణించారు. ఆయన వయస్సు 59 సంవత్సరాలు.

1948 లో ముందుగా సంస్థానాన్ని పాకిస్తాన్‌లో చేర్చివందుకు నిరసనగా ప్రజలు ఆయనపై తిరుగుబాటుజరిపారు. అప్పుడాయన ఇక్కడకు పారిపోయి వచ్చారు.

వచ్చేటప్పుడు కుటుంబాన్ని యాబత్తు అక్కడేవదలి, సుమారు 50 కుక్కలను తీసుకు వచ్చారు.

గమనిక

ఈ నెల 9 వ తేదీ ఆంధ్రపత్రిక 8 వ పుటలోని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం సమావేశ వార్తలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ పేరుకు బదులు శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి నారాయణ అని పొరపాటు దొర్లినదని గమనించవలెను.

నోటు:—(1) మునిసిపల్ పరిహద్దుల పలుపలనుండివచ్చి ప్రతి బండికిని, దానిని లాగుట కుపయోగించు జంతువులకు పై నుదహరించిన రెట్లలో సగము రెట్లు విధింపబడును.

(2) ప్రతి అర్ధ సంవత్సరమునకు బండికిగాని, వాహనమునకుగాని రు 0-12 న॥పై॥ చొప్పున సంబింగుఫీజు వసూలు చేయబడును.

బి. వీరయ్య,
స్పెషలు ఆఫీసరు
పార్వతీపురం మునిసిపాలిటీ.

క్రీడారంగం

145 పరుగులకే మద్రాస్ మొదటి ఇన్నింగ్సు ముగింపు

హైదరాబాద్ జట్టులోని కలీముల్ హక్ బౌలింగు ప్రతిభ

హైదరాబాద్, నవంబరు 8: ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్ టూర్నమెంటులో నేడు మద్రాసు జట్టు హైదరాబాదు జట్టు ముందు అప్రతిభులైపోయారు.

145 పరుగులకే అంతా అవుటు అయిపోవడంతో మద్రాస్ మొదటి ఇన్నింగ్సు ముగిసింది. తర్వాత రెండో ఇన్నింగ్సు ప్రారంభించి ఆట ముగిసే సరికి 14 పరుగులు మాత్రం చేశారు. అయితే వికెట్లు ఏమీ కోల్పోలేదు.

అంతకుముందు, నిన్న సాయంత్రం 8 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసి వున్న, హైదరాబాదు జట్టు మరి 34 పరుగులు చేసి అంతా అవుటు కావటంతో వారి మొదటి ఇన్నింగ్సు పూర్తి అయింది.

అంటే మద్రాసు హైదరాబాదు చెతిలో ఇన్నింగ్సు పోటమినుంచి తప్పుకొని బయట పడాలంటే రెపటి రోజు ఆటలో ఇంకా 187 పరుగులు చేయాలి.

మద్రాసు జట్టు ఆట తీరులో మొహబూబ్‌ఖాన్ బౌలింగు తప్పితే చెప్పదగింది ఏమీలేదు. రవి వికెటు పడిపోయిన తర్వాత స్కోరు 18 దగ్గర వుండగా రంగంలోకి వచ్చిన ఖాన్ స్కోరు 142 అయిన తర్వాత 9 వ వాడుగా అవుటు అయాడు. మొత్తం 149 నిమిషాలు ఆడి 69 పరుగులు చేశాడు. వాలుకు బౌండరీలు కొట్టాడు.

హైదరాబాదు కలీముల్ హక్ లెగ్ బ్రేక్, ఆఫ్ బ్రేక్ స్పిన్నింగ్ బంతులను ఒకసారి అదీ, ఇంకో సారి ఇదీగా తెలివిగా వేసి బాట్ చేసేవారిని చిక్కాకు పరిచాడు. 33 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

స్కోరు వివరం:

హైదరాబాదు మొదట ఇన్నింగ్సు
భూపజ్ కుమార్ 2, అబీద్ అలీ 30, ఖలీలుర్‌రహ్మాన్ 6, జె. బి. పటేల్ (రనౌట్) 6, లలిత్ మోహన్ 78, అసిఫ్ ఇక్బాల్ రజ్వీ 74, మహేందర్ 13, ప్రేమ్‌కుమార్ (ఎల్. బి. డబ్ల్యు) 15, ఖుర్షీద్ అమీన్ 48, ఖాదర్ హుస్సేనీ (రనౌట్) 42, కలీముల్ హక్ (అవుటు కాలేదు) 14. ఎక్స్‌ట్రాలు 18. మొత్తం 346.

మద్రాస్ – మొదటి ఇన్నింగ్సు:
రాధాకృష్ణన్ 2, వెంకటేశన్ 0, పి. కే. కృష్ణమూర్తి 9, ఖాదర్ హుస్సేనీ 3, వి. డి క్రుజ్ (రనౌట్) 3, జి. మోహన్‌రావు (ఎల్. బి. డబ్ల్యు) 2, మొహబూబ్ ఖాన్ 69, జవాద్ హుస్సేన్ 21, వి. రాజారాం 3, పి. సుబ్రమణ్యం (అవుటుకాలేదు) 5, పి. ఆర్. సుందరం 0. ఎక్స్‌ట్రాలు 8. మొత్తం 145.

మద్రాస్ రెండవ ఇన్నింగ్సు:
రాధాకృష్ణన్ (అవుటుకాలేదు) 3, వెంకటేశన్ (అవుటుకాలేదు) 10. ఎక్స్‌ట్రా 1. మొత్తం 14.

ఆస్ట్రేలియా-అఖిల మలయాలద్రా

సింగపూర్, నవంబరు 8: ఆస్ట్రేలియా, అఖిలమలయా క్రికెట్ జట్టులకు నేడిక్కడ జరిగిన ఒక్కరోజు మాచ్ డ్రా అయింది.

ఆస్ట్రేలియా జట్టు మొట్టమొదటి బ్యాటింగుప్రారంభించి 7 వికెట్లకు 176 పరుగులు చేసి డిక్లర్ చేశారు. వారిలో మాకే ఒక్కడే 49 పరుగులు చేశాడు.

అఖిలమలయాజట్టు ఆటముగిసేవరకు 8 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేశారు. వీరిలో ఎక్కువ పరుగులు చేసింది ఆర్. జాల్వ.

మహమ్మడన్ స్పోర్టింగ్ క్లబ్బు విజయం

పాట్నా, నవంబరు 8: శ్రీ కృష్ణా గోల్డ్‌కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ఫైనల్‌లో కలకత్తా మహమ్మడన్ స్పోర్టింగు క్లబ్బు నేడు పాట్నా అథ్లెటికో అసోసియేషన్‌ను 2-0 గోలులతో వోడించి బంగారపు కప్పును నిలుపుకొన్నది.

అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ టూర్నమెంటు

ఉస్మానియాకు మరోవిజయం

వాగపూర్, నవంబరు 8: దక్షిణ మండలం అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ టూర్నమెంటులో నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు సర్దార్ వల్లభభాయ్ పటేల్ విద్యాపీఠంజట్టును వోడించింది. ఈ టూర్నమెంటులో ఈజట్టుకు ఇది రెండవ విజయం.

ఈ జట్టు విద్యాపీఠం జట్టును 15-4, 15-7 పాయింట్లతో వోడించింది.

నేడు జరిగిన రెండవపోటీలో వాగపూర్ విశ్వవిద్యాలయంజట్టు మద్రాస్ విశ్వవిద్యాలయం జట్టును 12-15, 15-9, 15-2 పాయింట్లతో వోడించింది.

కాంట్రాక్టు బ్రిడ్జిపోటీకి ఆంధ్ర జట్టు

విజయవాడ, నవంబరు 8: కాంట్రాక్టు బ్రిడ్జి జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 14 నుంచి 22 వరకూ బొంబాయిలో జరుగుతాయి ఆంధ్రబ్రిడ్జి అసోసియేషన్ తరపున ఈ క్రింద పేర్కొన్న జట్టు ఈ పోటీలలో పాల్గొనబోతున్నారు: సర్వశ్రీ పి. సాంబశివరావు (కెప్టెన్), పి. వెంకటరత్నం, ఎన్. తిరుమలరావు, ఎన్. వెంకటరావు, కె. అప్పారావు, కె. శ్రీ రామమూర్తి, శ్రీ కె. సుబ్బరామయ్య, శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి రిజర్వులుగా వుంటారు.

ఆకాశవాణి

బుధవారం, నవంబరు 11

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె. వా. 7-15 ఎమ్. జె రావు: వీణ 7-45 సంగీత శిక్షణ 8-00 అం. వా. 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 స్త్రీల కార్యక్రమము 1-30 లయవిన్యాసం 1-50 తె. వా. 2-00 శ్రీమతి సంగీత్ 2-10 ఉ. వా. 2-20 ఉన్నతి పాఠశాలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, 3-45 ఉన్నతి పాఠశాలలకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా, 6-15 నాటిక (ఉర్దూ) 7-00 తె. వా. 7-15 (ప్రసంగం(హిందీ) 7-30 వార్తావాహిని 7-40 విరాగి సంగీతం 7-45 క్రీడా సమితి (ఉర్దూ) 8-00 'దేవునివార్త్య' నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-50 సుగమ సంగీత 9-00 అం. వా. 9-15 ఉ. వా. 8-50 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎ వలె, 2-10 ఎస్. శ్రీరామశర్మ, 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, 3-45 ఎ వలె.

(60.14 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఎ వలె, 9-00 అం. వా. 9-15 లలిత్ సంగీత్ (విజయవాడనుండి రిలే) 9-30 ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6.40 భక్తి రంజని (హైదరాబాదు నుండి రిలే) 7 తె. వా. 7-15 వీణ (హైదరాబాదు నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1 గానసుధ 1-30 మైనూరి టి. చౌడయ్య వయొలిన్ 1-50 తె. వా. 2 ప్రసారసమాప్తి 3-30 వయోలిన్ 3-45 ఉన్నతిపాఠశాలలకు (హైదరాబాదునుండి రిలే) 4-15 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే) 7-40 లలితసంగీతం 8 నాటిక మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీనుంచిరిలే 8-50 నాదమని బ్యాండ్ 9 అం. వా. 9-15 లలితసంగీతం 9-30 వై. శాంతయ్య: క్లారినెట్ 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6.55 మంగళ గానం, 7-00 తుదిప్పాపెల్ గళ్, 7-10 కార్యక్రమ వివరణ, 7-15 తె. వా. 7-30 సి. ఎస్. కృష్ణ అయ్యర్, 8-00 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం), 1-00 స్త్రీల కార్యక్రమము (తిరుచ్చినుండి రిలే), 1-30 గాన మంజరి, 1-40 హిం. వా. 1-50 గీత మంజరి, 2-00 తె. వా. 2-10 ఉన్నతి పాఠశాలలకు (తమిళము), 2.40 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎమ్. పభావతిఅయ్యర్: వీణ, 6-05 ప్రాంతీయ శెయిదిగళ్, 6-15 (గ్రామస్థులకు (తమిళము), 7.15 తె. వా. 7-30 'పీరియల్ నాటికి' (తమిళం). 7.45 'ప్రపంచం' (తమిళం), 8.50 ఆర్. రాజగోపాల్, 8-30 ఢిల్లీ నుంచి రిలే, 8-50 వాద్య గోష్ఠి. 9-00 కున్నక్కుడి వెంకటరామ అయ్యర్, 9-30 అపూర్వ కీర్తనలు, 9-45సి. ఎస్. గోవిందస్వామి పిళ్ళై: నాదస్వరం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211 3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7 తె. వా. 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వలె 8 అం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమము (తమిళం) 12-30 ఎ వలె 1 కదంబం 1.30 అం. వా. 1-40 గాత్ర సంగీతం 1-50 తె. వా. 2 లలిత సంగీతం 2-10 ఎ వలె.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-05 ఎ వలె 6-15 కదంబం 7 తె.వా. 7-15 కూట్టపాడల్ గళ్ 7-40 'ఆదర్శదలన చిత్రిణు' పరిచయ సంభాషణ 7-45 సంగీతమాల 8 దేవుని హత్య నాటిక: 8 30 వి. రంగనాయకి 9 అం. వా. 9-15 మద్రాసులో ఈ వారం 9-25 వాద్య సంగీతం 9-30 శ్రోతలు కోరిన పాటలు 10-30 ప్రసార సమాప్తి.

కీ॥ శే॥ శివరామ్ ఆప్టే సాహిత్య సేవ

రాష్ట్రపతి జోహార్లు

పూనా, నవంబర్ 5: 60 సం॥క్రితం ప్రప్రథమంగా ఇంగ్లీషు-సంస్కృతం నిఘంటువును రూపొందించిన కీ॥ శే॥ వామన్ శివరామ్ ఆప్టే, సాహిత్యసేవకు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు జోహార్లు అర్పించారు.

నిఘంటువు నూతన ముద్రణకు ప్రారంభోత్సవం జరుపుకూ రాష్ట్రపతి ఇలా అ

రజాకార్ ఖైదీల విడుదల

బొంబాయిముంత్రి హామీ

హైదరాబాదు, నవంబరు 8:— బొంబాయి రాష్ట్రంలోని జైళ్లలో శిక్షలనుభవిస్తున్న మీ పేరు దగ్గరగా ఖైదీలను విడుదల చేస్తే ఎంతగానో సంతోషించుతామని అంధ్ర ప్రజా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ తరఫున మీ రాయబారి వరంగల్ కు అ రాష్ట్ర గృహమంత్రి శ్రీ ఎస్. జి. కాజీ చెప్పినట్లు తెలిసింది.

ఇటువంటి ఖైదీలు మొత్తం 19 మందిలో 9 మంది ఆంధ్రప్రదేశ్ లోనూ 10 మంది బొంబాయి రాష్ట్రంలోనూ శిక్షలనుభవిస్తున్నారట. వీరందరూ ఇరవై ఆరు ఇటీవల హైదరాబాదు రాష్ట్రంలోని మరాఠ్వాడా ప్రాంతానికి చెందినవారు. ఆంధ్రప్రదేశ్ లోని ఖైదీలను విడుదల చేయవలసినదిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కిందటి రిపబ్లిక్ దినోత్సవం నాడు ఉత్తరువులు జారీ చేసింది.

బొంబాయి మంత్రివర్గ అతిథి గృహంలో హబీబ్ మహమ్మద్ ఖాన్, అబుల్ అజీజ్ బందర్ దాల్, నవాబ్ ముద్దమ్ అలీఖాన్, ఖుర్షీద్ హసాన్ గారలు కలుసుకొని ఈ విజ్ఞప్తిని సమర్పించారు.

ఈ ఉభయ ప్రభుత్వాల మధ్యా ఈ సమస్యపై ఇంతకుముందు ఏకీభావం కుదిరి వుండు బొంబాయిలోని ఖైదీలను కాని, ఈ రాష్ట్రంలోని ఖైదీలను కాని ఇంతవరకూ వదలి పెట్టలేదు.

సహకార సేద్యంపై దేశవ్యాప్త ప్రచారం

ఇందిరాగాంధీ సూచన

హైదరాబాదు, నవంబరు 7: సహకార వారోత్సవాల సందర్భంలో సహకారిత్వం, సేవా సహకార సంఘాల పట్ల అనుకూల వాతావరణం సృష్టించేందుకు సహకార్యా పంగా విస్తృత ప్రచారం జరగగలదని ఆశిస్తున్నట్లు కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు 37 వ అంతర్జాతీయ సహకార దినోత్సవ సందర్భంలో పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

"అర్థికాభివృద్ధికి చాలా ముఖ్యమైన ఈ సూత్రానికి వ్యక్తిగతంగా కొందరు పనిగట్టుకు ప్రచారం చేస్తున్నారు. కనుక ఈ సమయంలో ఇది ప్రత్యేక ప్రాముఖ్యం కలిగివున్నది" అని సూచించారు.

మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యు. యన్. ధేబర్ ఒక సందేశం పంపుతూ దేశంలో సహకార సిద్ధాంతానికి బలమైన పునాదివేయడిందని, ఆర్థిక రంగంలో జాతీయీకరణలో ఇది అనివార్యమైనదియిందని తెలిపారు. నూరింటికి 60 వంతులుండే రైతులు ఏదేశాల లోపు భూమికి లిగిఉన్న - కేశంలో, పారాన్యప్రజల చిన్న మొత్తాల పొదుపుపై ఆర్థికాభివృద్ధి ఆధారపడివున్నదనే దేశంలో సహకారం వివాశిరగ్యా లేదని తెలిపారు.

ఉస్మానియా ఉద్యోగుల ఇబ్బందులు

గవర్నరుకు విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 7:— ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యోగుల యూనియన్ నిన్న ఒక ఇబ్బందులను తెలుపుతూ విశ్వవిద్యాలయం చాన్సలర్ అయిన రాష్ట్రగవర్నరు కు విజ్ఞప్తి అందజేయటకు సులక్ష్ బజార్ లోని మహిళా కళాశాల నుండి విశ్వవిద్యాలయ కళాశాలలకు అన్నిటికీ ఉద్యోగులు ఊరేగింపు జరిపారు. జంటనగరాల్లోని కళాశాలలు అన్నిటినుండీ ఉద్యోగులు ఊరేగింపులో పాల్గొన్నారు.

పనిచేతి తిప్పలవల గవర్నరు దాజభవనంలో ఉద్యోగుల విజ్ఞప్తి వ్యయంగా స్వీకరించలేక ఇచ్చి పంపవలసిందిగా కోరారు. ఉద్యోగులు అల్లా ఇచ్చి వెళ్ళారు.

ఆ పేర్కొన్నతో పాటు విశ్వవిద్యాలయం ఉద్యోగులకు ప్రత్యేకంగా ఒక పేతన సంఘాన్ని నియమించాలని ఈ విజ్ఞప్తి ద్వారా కోరారు.

ఆ తరువాత చార్మినార్ వద్ద జరిగిన సభలో జాతీయ కార్మిక కాంగ్రెసు నాయకులు ఉపన్యసించారు.

శ్రీశైలం, భద్రాచలంలో దీపావళి పర్వాలు

హైదరాబాద్, నవంబరు 8: శ్రీశైలంలో దీపావళినాడు శ్రీ భ్రమరాంబామల్లికార్జునస్వామి యందలి పవిత్ర దిపోత్సవము లక్ష దీపాలు మార్పున, తి ఓల్కాగ్నులు, అభిషేకాలు జరిగినవని ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీ వి. రాజగోపాలరాజు తెలుపుతున్నారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణమండపంలో దీపావళి పర్వదినమున వారు స్వామికి ప్రత్యేక అభిషేకాలు జరిగినవని ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీ కె. రాజగోపాలరావు తెలుపుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్

మెదక్ జిల్లా ప్రతినిధులు

హైదరాబాదు, నవంబరు 7 ఈ క్రింద వారు మెదక్ జిల్లా నుండి ప్రదేశ్ కాంగ్రెసుకు ప్రతినిధులుగా ఎన్నికైనారు.

వారు: ప్రయుతులు వి. బి. రాజు (అధ్యక్షులు నియోజకవర్గం) పి. వి. రాజేశ్వరరావు (నిజామాబాదు) జె. రంగారెడ్డి (సంగారెడ్డి) పి. రంగారెడ్డి (వర్గాల్) ఎస్. లక్ష్మీనారెడ్డి (అందోల్)

రెవెన్యూ ఉద్యోగి ఇంటో చోరీ నేరం

22 సంవత్సరాల యువకుని అరెస్టు

హైదరాబాదు, నవంబరు 8: రెవెన్యూ శాఖ సూపరింటెండెంటు శ్రీ రత్నం ఇంట్లో పట్టపగలు జరిగిన దొంగతనం సందర్భంలో 22 సంవత్సరాల యువకుడు క్రిస్టాఫర్ ను (సెంట్రల్ క్రైమ్ స్టేషన్) జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు చెప్పిన ఆధారంగా సుమారు గం 4 వేల నగలు దొరికినవి.

ఎవరూ లేకుండా చూచి కిందటి నెల 6 వ తేదీన ఈ నిందితుడు శ్రీ రత్నం ఇంటిలో జొరబడి నగలూ, కొన్ని మూ ఎత్తుకుపోయినాడట. కాచిగూడా పోలీసుల్లో కేసు దాఖలయింది. అసిస్టెంట్ పోలీస్ కమీషనరు (నేరాలశాఖ) శ్రీ వెంకటరాయుడు పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభమైంది. ఎవో కొన్ని ఆధారాలు దొరుకగా పోలీసులు హబీబ్ నగరం వెళ్ళి క్రిస్టాఫర్ ను అరెస్టు చేశారు.

మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతార్థుడైనాడు క్రిస్టాఫర్. బాగా ఆటలాడుతాడు. పాఠశాలలో బహుమతులు సంపాదించాడు. దొంగతనం నేరాలకు ఇంతకుముందు ఎన్నిసార్లు ఖైదుకు వెళ్ళివచ్చాడు క్రిస్టాఫరు చెయ్య ఉన్న ఇంకా మూడు చోరీ నేరాలనుకూడా పోలీసులు పట్టుకొన్నారు

బొంబాయి విభజన సమస్య

ఈ 9, 10 తేదీలలో కాంగ్రెసు కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 7: తొమ్మిదిమంది సభ్యులతో కూడిన బొంబాయి సంఘం చేసిన తాత్కాలిక నిర్ణయాల వ్యవస్థ బొంబాయిరాష్ట్ర విభజన సమస్యను పరిశీలించడానికి కాంగ్రెసు కార్యవర్గం ఈ 9 10 తేదీలలో ఇక్కడ సమావేశం కావలసిందని తెలిసింది.

బొంబాయిసంఘం. కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ జి. బి. పంత్ అధ్యక్షతన ఈ 10 వ తేదిన ఇక్కడ సమావేశం కావలసి ఉన్నది. విద్యార్థుల చెందిన కొందరు ప్రముఖ కాంగ్రెసువాదులు ఈ సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను వల్లడిస్తారు.

వచ్చేనెల కాంగ్రెసు అధ్యక్షుడు పదవికి జరుగనున్న ఎన్నికలకు అభ్యర్థిని పేర్కొనే విషయమై కార్యవర్గం ఇష్టాగోష్ఠి సాగించి ఒక నిర్ణయానికి రావచ్చు. శ్రీమతి ఇందిరాగాంధి పేరు తిరిగి ఆ పదవికి ఎన్నుకోవాలని కార్యవర్గంలోని కొందరు సభ్యులు సూచించవచ్చునని లాక్షీవర్గాలద్వారా తెలిసింది.

ఆ పదవి లక్ష్యం ప్రాంతంలో పేదవారు జరిపిన గుంపుక్రమంపై కార్యవర్గం చర్చించనున్నది.

కేరళ తృతీయ ప్రణాళిక

180 కోట్ల ఖర్చుకు కార్యక్రమాలు

తిరువనంతపురం నవంబరు 7: కేరళ రాష్ట్రానికి ప్రభుత్వం తయారుచేసిన తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో 180 కోట్ల ఖర్చుకు కార్యక్రమాలు రూపొందించారు. రెండవ ప్రణాళికలో ఈ రాష్ట్రానికి 87 కోట్లు ఖర్చుకు ప్రతిపాదించే కార్యక్రమాలే చేపట్టవచ్చు.

మూడవ ప్రణాళిక కాలంలో ఖర్చు చేయాలని ప్రతిపాదించిన 180 కోట్లలో రాష్ట్రం సమకూర్చు కలగిన 0 కోట్లు. ఈ 7 లో 30 కోట్లు ఋణాల ద్వారా. 5 కోట్లు కొత్తపన్నుల ద్వారా సేకరించాలని పేర్కొన్నారు.

ఈ ముసాయిదాను చర్చించటానికి రాష్ట్ర ప్రణాళిక సలహా సంఘం లేదు 18 వ తేదిన సమావేశం కానున్నది.

ఒంగోలుతాలూకా పంచాయతీ సమితులు

అధ్యక్షి ఉపాధ్యక్షుల ఎన్నికలు

ఒంగోలు, నవంబరు 7: ఒంగోలు ప్రాంత పంచాయతీ సమితి అధ్యక్షులుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కేశవరావు రావిలి గారెడ్డి, ఉపాధ్యక్షులుగా స్వతంత్ర అభ్యర్థి శ్రీ మొలకపల్లి వేణుగోపాల్ ఎన్నికైనారు. ఎలక్షన్ అధికారి శ్రీ కృష్ణమన్ ఈ ఎన్నికలు జరిపించారు.

కనిగిరి బోలు పంచాయతీ సమితి అధ్యక్షులుగా స్వతంత్ర అభ్యర్థి శ్రీ పి. కూరి వీరయ్య, ఉపాధ్యక్షులుగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. జయరామరెడ్డి ఎన్నికైనారు.

కందుకూరు పంచాయతీ సమితి అధ్యక్షులుగా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ముండ్లమూరి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా స్వతంత్ర అభ్యర్థి శ్రీ వెలుగూరి బుల్లయ్యగారు ఎన్నికైనారు

మద్దిపాడు పంచాయతీ సమితి అధ్యక్షులుగా కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ యు. తులసి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ముండ్లమూరి వెంకటేశ్వర్లు ఎన్నికైనారు. స్వ. వి.

ఈమధ్య పాతఢిల్లీ ఆంధ్ర సంఘం శాఖ అధ్యక్షులవారు వైజ్ఞానిక కార్యక్రమాలు ప్రారంభించారు కిర్చీలో ఎడమ నుండి కుడికి: (1) శ్రీ పి. భుజంగరావు (పాతఢిల్లీ ఆంధ్ర సంఘ కార్యదర్శి) (2) డా॥ గు. పి. ఉమామహేశ్వరరావు (పాతఢిల్లీ ఆంధ్ర సంఘ అధ్యక్షులు) (3) శ్రీమతి కొత్తలక్ష్మి రఘురామ్ (ఢిల్లీ ఆంధ్ర సంఘ అధ్యక్షురాలు) (4) శ్రీమతి డాక్టర్ పి. లక్ష్మీకాంతరావు (5) శ్రీ టి. కోదండరామయ్య (ఢిల్లీ ఆంధ్ర సంఘ ప్రధాన కార్యదర్శి) నిలుచున్నవారిలో: మధ్యనున్నవారు ఆంధ్ర సంఘం పాతఢిల్లీ శాఖ పరాయ కార్యదర్శి శ్రీమతి శేషమ్మ బాయి.

అఖిలభారత ప్రాతిపదికపై ఉద్యోగుల ఎన్నిక

పరిపాలనా పాటవం పెంపొందించే మార్గం: ఆడిటర్ జనరల్ సూచన

అలహాబాద్, నవంబరు 7: పరిపాలనా పాటవాన్ని కాపాడేందుకుఅఖిల భారత ప్రాతిపదికపై ఉద్యోగులను ఎన్నుకునే పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టడం అవసరమని భారత ఆడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. చందా నేడు ఇక్కడ ఆడిట్, అకౌంట్స్ శాఖ ద్వితీయ శ్రేణి ఉద్యోగుల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చూచించారు.

ఆయన తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు: "ప్రభుత్వ శాఖలలో కళింగలోని అన్ని ప్రాంతాలవారూ ఉన్నట్లయితే, సర్వ సమైక్యతకు ప్రాముఖ్యం ఇచ్చినట్లే కాక, జాతీయ దృక్పథం అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించినట్లుకూడా అవుతుంది. ప్రతిరాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలోను ప్రాంతీయ తత్వంతో పరిమితి దృక్పథం అలవడని ఉద్యోగులు ఉండే అవకాశం కలుగుతుంది."

"ఈ శాఖలు కేవలం రాష్ట్ర ప్రభుత్వం అగుపులోనే కాక, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సంయుక్త అధ్యక్షత్వంక్రింద పనిచేస్తాయి దీనివల్ల ఉద్యోగులు స్థానికమైన వత్తిడికి లొంగవలసిన అవసరంలేక స్వేచ్ఛగా పాతిగా తమ బాధ్యతలనిర్వహించుకోగలుగుతారు."

"ఇంజనీరింగ్ వ్యవసాయం, అటవీ, విజ్ఞానశాస్త్ర పరిశోధన, ఆరోగ్యం మొదలైన సాంకేతిక శాఖలను అఖిల భారత ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించాలి. ఈ శాఖలలో పనిచేసేవారి తాలూకు స్కేళ్ళను సవరించి, ఐ.ఎ.ఎస్ ఉద్యోగులతో సమానమైన హోదా కల్పించటం అవసరం. బ్రిటన్ లో ఉన్నట్లుగా విజ్ఞానశాస్త్ర సాంకేతిక ఉద్యోగులకు ఒకే ఒక శాఖను ఏర్పాటు చేయాలి."

"పలువురికొల సాంకేతికేతర శాఖలు వేటికవి స్వతంత్రశాఖలుగా పనిచేయటం ప్రస్తుత పరిపాలనా విధానంలోని మరొక లోటు. ఈ శాఖలకు ఉద్యోగులను ఎన్నుకునేందుకు పోటీ పరీక్షలు పెట్టి, వారివారి ప్రతిభనుబట్టి అభ్యర్థులను ఆ యా పదవులలో నియమించటం జరగుతోంది. ఇలా చేయడంవల్ల ఈ అభ్యర్థుల ఉద్యోగభద్రత ఇతర సౌకర్యాలు ఆయా కేటగిరీకి పరిమితమై శాంతిస్తాయి. కేంద్ర సచివాలయంలో పనిచేయడానికి ఎక్కువ మంది ఉద్యోగులను ఎన్నుకోవటం ఇటీవల ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని, కేంద్రప్రభుత్వ పదవులకు శాశ్వతంగా కొందరు యువకులను తీసుకోవటాన్ని వారిని అందరిలో కూడా బెబుతుంది అవుతుంది ఈ ఉద్యోగులకు దేశంలో వచ్చే మార్పులతోను, సమస్యలతోను సంబంధం లేకుండా పోతుంది."

"ప్రస్తుతం అనుభవంలో ఉన్న పింఛను నిబంధనలను పునఃపరిశీలించటం అవసరం. ఈ నిబంధనలు ఉద్యోగులకు చిక్కులు తెచ్చిపెట్టే అవకాశం కనిపిస్తోంది. బ్రిటన్ లోను, తదితర దేశాలలోను పింఛను పథకాలను ఉద్యోగి పదవీ విరమణం చేసేటప్పుడు తీసుకున్న జీతంతో ముడిపెడుతున్నారు. పింఛను నిధి అంటూ ఒకటి ఏర్పాటుచేసి ఉద్యోగి జీతంలో కొంతభాగం ఈ నిధికోసం వసూలు చేస్తున్నారు. ఇలా చేయటంవల్ల ప్రభుత్వానికి అదనపు భారం ఏమీ లేకుండా పే పింఛను దారులకు, వారి కుటుంబాలకు తగు ఎగుపాయాలు ఏర్పాటుచేసేటట్లు కలగకతోంది. ఇలాంటి పథకాన్ని మనదేశంలో అమలుచేయడానికి గల అవకాశాన్ని పరిశీలించాలి."

రాజధానిలో సహకారోత్సవం

శ్రీ కే. సి. రెడ్డి ఉద్బోధ

హైదరాబాదు, నవంబరు 7. ఉన్నతమైన సంప్రదాయాలు, ప్రాచీన కాలం నుంచి అనుభవంలో ఉంటూ వచ్చిన సంఘటితత్వం అంటే సాంఘిక సంస్థలు మనదేశంలో ఉండగా సహకారవ్యవస్థలో తగు మార్పులు చేసుకుంటూ సత్ఫలితాలు పొందటానికి మనకు ఎన్నో అవకాశాలు గలవని, వీటిని జారవిడుచుకోరాదని కేంద్ర గృహనిర్మాణ, సరఫరాశాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు సహకార వారోత్సవాల సభలో సూచించారు.

37-వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రారంభించేస్తూ ప్రజాస్వామిక పద్ధతిన అర్థికాభివృద్ధికి తలపెట్టిన ఈ తరుణంలో వివిధ రంగాలలో సహకార సూత్రాలు అనుసరించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని మంత్రి చెప్పారు. దైనందిన జీవనంలో కూడా ఈ సూత్రాలను ప్రతి ఒక్కరు అనుసరించగలగాలని, ఇందుకు సహకార సంఘాలు కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశం సందర్భమున నవంబరు 12 వ తేదీన ప్రణాళికాదినము జరుగుతుంది. అఖిలభారత యూనియన్ కార్యక్రమాలలో శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన 'సహకారము ప్రణాళిక రచన' పూర్తి ఇంగ్లీషులో గోష్ఠి జరుగుతుంది. ప్రముఖులు వి. బి. రాజు, జి. చంద్రశేఖరం, యం.ఎస్. రాజలింగం, మాధవరావు అవార్డు గ్రహీతలు ఈ గోష్ఠిలో పాల్గొంటారు. ఆరోజు రాత్రి 8-30 గం॥లకు నవయుగ మిత్రమండలి 'సహకార ప్రతిజ్ఞ' అనే ఇంగ్లీషు నాటకమును ప్రదర్శిస్తారు.

బాల సాహిత్య పదర్శనం

విజయవాడ, నవంబరు 9: ప్రధాన మంత్రి నెహ్రూ జన్మదినోత్సవము సందర్భముగా దక్షిణభారత పుస్తక పరిశ్రమమండలి నవంబరు 14 వ తేదీన 1500-ఎ మౌంట్ రోడ్ (కె. సి. పి. లిమిటెడ్ కు ఎదురుగా) వివిధభాషలలోని బాల సాహిత్యప్రదర్శనము ఏర్పాటు చేస్తున్నారు. మద్రాసు ప్రభుత్వం రివిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలు ఈ ప్రదర్శనమును ప్రారంభిస్తారు. 14, 15. 16 తేదీలలో జనం ఉచితముగా ఈ ప్రదర్శనమును చూడవచ్చును.

భారత స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం

విజయవాడ, నవంబరు 7: అఖిలభారత స్వతంత్రపార్టీ కార్యవర్గమండలి డిశంబరు 8, 9, 10 తేదీలలో హైదరాబాదులో జరుగుతుంది.

ఈ సందర్భంలో హైదరాబాదు నగర పార్టీ కన్వెన్షన్ కూడా జరుగుతుందని తెలుస్తోంది. (స్వ. వి)

మంచిర్యాల విద్యార్థులసమ్మె

భారతదేశ పరిపాలకులపై వైదురుర్యాకమంకు ఆగ్రహంగా మంచిర్యాల విద్యార్థులు ఈ నెల 4 వ తేదీన సమ్మె చేశారు. ఊరేగింపు, బహిరంగ సభ జరిగినవి. వైదాపట్ల నిర్మాణిస్తున్న పార్టీ అనుకూలత ఖరిని అవలంబిస్తున్నందుకు నిరసన చెప్పే తీర్మానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ కు ఒకే తంతి తపాల మండలం

హైదరాబాద్, నవంబరు 8. ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ లోను, పట్టణాలలోను విడివిడిగా వుంటున్న తంతి, తపాలా మండలములను విలీనం చేసే రామ్మనుంతికు సలహా ఇవ్వటం ఎగ్జాటుకరించి భారత ప్రభుత్వంవారు పరిశీలిస్తున్నారు.

హైదరాబాద్ ప్రాంత తంతి తపాలా ఆటలపోటీ, బహుమతి ప్రదానోత్సవమునకు అధ్యక్షతి వహిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వల్లడించారు.

పరిపాలనా సౌకర్యం దృష్ట్యా శీఘ్రంగా ఈ విలీనము పూర్తిచేయవలసిన ఆశిస్తున్నామనికూడా ముఖ్యమంత్రి చెప్పారు

"ప్రస్తుతము వివిధ రైల్వే మండలాలు క్రింద వున్న రాష్ట్రమునంతనూ ఒకే రైల్వే మండలంక్రిందకి తీసుకొని రావటం వాంఛనీయమనికూడా ముఖ్యమంత్రి అన్నారు.

దేశరక్షణకు ఓడలు బడికిలు

తగవని ఆర్థికమంత్రి

అహమ్మదాబాదు, నవంబరు 8:— భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిచ్చిన మాట్లాడుతూ రక్షణ ఒప్పందాలు చేసుకోవటం, అలాంటి వాటిలో చేరడాన్నిగురించి భారతదేశం యోచించగా దన్నారు: ఏవైనా పునుంచి ఎలాంటి గుర్తింపుగా ప్రమాదం వచ్చినా ఎదుర్కొనగల స్థైర్యం, ఆత్మవిశ్వాసం భారతప్రజలకు పూర్తిగా కలదన్నారు

ఏ కూటంలోనూ చేరకుండా, శాంతియుతంగా జీవించాలనే వైదేశిక నీతి భారతదేశపు పురాతన సంస్కృతి, నాగరికతనుంచి రూపొందినదంటూ ఇప్పుడు చేసిన తెల్పిన పరిహద్దు వివాదపరిష్కారం అది నిలిచి జరుగుతుందగల దన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ భారతి వైదేశిక నీతి మారాలనే వాదనను ప్రచారాన్ని ఖండించారు ప్రజలలో కలిగిస్తున్న అపోహలను తొలగించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

రైల్వే కళాసీ ప్రాయోపవేశం

హైదరాబాదు, నవంబరు 8: గుజుమండ్రిలోని ఇంజన్ షెడ్ లో ఇదివరకు కళాసీగా పనిచేసిన శ్యామ్‌బాబు రైల్వే ఇన్స్టిట్యూట్ ఆవరణలో ఈ నెల 5 వ తేదీనుంచి ప్రాయోపవేశం చేస్తున్నాడు 1954 లో ఉద్యోగం నుంచి శ్యామ్‌బాబు తొలగించారు. ఎంతి ప్రయత్నించినా మళ్ళీ ఉద్యోగం లభించలేదట.

* * *

కళాసీ ఉద్యోగంలోకి తిసుకు రైల్వే అధికారులు తీసుకోలేదనే కారణాన గుజుమండ్రి కోర్టు స్టేషనుకు కాంపౌండ్ లో ఈ నెల 5 వ తేదీనుంచి ప్రాయోపవేశం చేస్తున్నాడు:

కొద్ది ప్రతులే వున్నాయి త్వరపడండి.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారికి అంకితమివ్వబడిన అత్యాధునిక డిక్టివ్ నవల

ప్రియురాలు చంపినప్రేయసి

త్రిపర్ణ ముఖచిత్రం. వెల 1 రు.

విరహశృంగార భయానక గుణ రసాలను ప్రకటించే జానపద గాథ.

రాజహంతకుడు

త్రిపర్ణముఖచిత్రం. వెల 75. న.పై

ఏజెంట్లకు 25% కమిషన్

వంటనే మీ ఆర్డర్లు పంపండి

... ప్రతులకు - వివరాలకు ...

శ్రీ బాలాజీ పబ్లిషింగ్ హౌస్

హిందూపురం

(ఆంధ్రప్రదేశ్)

వ్యాపారస్తులు

చిత్రింజన్ ఎంఐఆర్ ప్రైజెస్ (రిజిస్టర్డ్) హైదరాబాద్ వారి నవ్య నూతన ఫ్యాక్టరీలో తయారుకు చున్న 1959-60 డైరెక్టరీలో వ్యాపారస్తులంతా తమతమ అడ్రసులు, ప్రకటనలు మా ఏజంట్లద్వారా ఇవ్వగోరుతాము.

ఆగ్నేయ రైల్వే

టెండరు నోటీసు

Tender No. CON/GM/59/Handling/NMP/KGF/60-61/59

ఆగ్నేయ రైల్వేమీది నెల్లూరు, కృష్ణపురమంటపి కన్‌స్ట్రక్షన్ మరియు టాక్ డిపోలలో 12-1 60 తేదీ నుండి 31 3.61 తేదీ వరకు టెండరు జతపర్చిన పట్టీలోని కనీసరుసుల ప్రకారము పనులను జరగించుటకు రైల్వే సామగ్రిని సర్దుటకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 27-11-59 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు కావలసినవారు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, గార్డన్ రీచి వారినుండి, ఫారము 1 టి. రు. 5/- వంతున వుండూరు ఫారములవారు స్వయముగా రోకుముగాను, నెలివూరు ఫారములవారు మనియార్డరు ద్వారాను, ఈ రైల్వే చీఫ్ క్యాషియరు, గార్డన్ రీచి వారివద్ద చెల్లించిపొందిన రశీదు దాఖలు చేసి, పొందవచ్చును.

ప్రతి టెండరు వెంట, యీ రైల్వే చీఫ్ కాషియరువద్ద రు. 1000/- లు దరావత్తు క్రింద చెల్లించి పొందిన రశీదు జతపర్చి పంపవలెను. లేనంతట టెండర్లు నిరాకరింపబడును. రైల్వేవారు ఆమోదించిన కాంటాక్టర్ల పట్టీలో లేని టెండర్లు తమ టెండరుతో కనీ కంటాక్సు చెల్లించి పొందిన పత్రము మైనా సర్టిఫికేటు జతపర్చి పంపవలెను.

జనరల్ మేనేజరు.

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,

అమరావతి రోడ్డు — గుంటూరు.

నవంబరు సెషను ప్రారంభము 25-11-59

కేంద్ర ప్రభుత్వముచే B.E., B.Sc., (Eng) డిగ్రీకు సమానముగా గుర్తింపబడిన A.M.I.E. (Studentship Section A and B) పరీక్షలకు కొప్పు విద్యార్హతలు. అనుభవముగల అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడును అత్యున్నత పరీక్షాఫలితములు మా ప్రత్యేకత. వ్యక్తిగతశిక్షణ మా విశిష్టత. Inter (లేక దానికి సమానమైన పరీక్ష) B.A., B.Sc., విద్యార్థులకు మూడు సంవత్సరముల కోర్సు (ఇంటరు మూడవ భాగములో M.P.C తో ప్యాసుకావాలి) ప్రీయూనివర్సిటీ మాథమేటిక్సు ఫిజిక్సు సైన్సులతో ప్యాసయినవారికి వారులు సంవత్సరముల కోర్సు (ప్రాక్టికల్ ట్రైనింగు - అ. ఇంటిసు క్లిష్టు ఎర్పాటు కలదు.

ప్రాస్పెక్టసు అడ్మిషన్ ఫారములకు 1 రూపాయి M.O. చేయుండి.

తాతినేని సూర్యనారాయణరావు, C.E., A.M.I.E. (Ind) ప్రిన్సిపాల్.

చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బహుమానాలు, వారసులమధ్యేవారి మధ్యరింయటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒకవంతు ధాతువుకు 80 వంతుల గర్భం సమ్మవుతుంది కేవ అబ్బాయని ఎలా నిరూపించారు, బీజాల బదులు బల్ల ఫలితాలు, వాటిలో నొప్పులవల్ల, బుద్ధి పరిబీజాలు, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు. దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు. యింకా మీ జీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3-50. పోస్టు ఖర్చు ఉచితం. ఇది క్రిందిబోటే కోరుకుడు. ఆరోగ్యసేవ ప్రచురణలు, అశోకనగరు. ఎలూరు. ఆంధ్రకు వ్రాస్తే రి. పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.

SWASTIK

నరసు కాఫీ

అచ్చమైన కాఫీ
అసలైన కాఫీ
నిజమైన తేడాలతో

వ్యక్తిగత రుచులకు అనుగుణ్యంగా

4 ప్రత్యేక రకాలు:

ఎప్పుడు ఎదిగే అప్పుడే కాఫీ కైము-ప్రతివారూ ఒక కప్పు మంచి కాఫీ ముఖ్యంగా నరసు కాఫీ అంటే ఎంతో బనందపడతారు. నేడు నరసు కాఫీ పెళ్లి పార్టీలకు, హోటళ్లకు, రెస్టారెంటు వగైరాలకు మొత్తముగా బల్క్ ప్యాకింగులలో లభిస్తుంది.

(1) ప్లాంటేషన్ పిలిటీ
(2) ప్లాంటేషన్ రాయలీ ఎక్స్ట్రాబోల్డ్
(3) అరేబికాస్పెషల్
(4) బ్లెండాలీ

నరూస్ మాన్యుఫ్యాక్చరింగ్ కం. ప్రైవేటు లిమిటెడ్., శేలము & మద్రాసు.

ఎట్లు, ఎందుచేత

'అనాసిన్'

అందలి నాలుగు మందులవల్ల

నొప్పిని నివారించుటకు చాలామంచిది



'అనాసిన్' వైజ్ఞానికంగా చేర్చబడి యున్నట్టి అందలి నాలుగు మందులతో వైద్యుని సురక్షిత పైన పొందు యోగమువలె నొప్పిని అతిశీఘ్రముగాను పూర్తిగాను నివారించును. అనాసిన్ (1) తలనొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, నొప్పులు నొప్పులను అతిశీఘ్రముగా నివారించును. (2) వరముల పోట్లను శమన పర్చును—మిమ్ములను సుఖముగా నిద్రమింప జేయును. (3) మాంద్యమును పోగొట్టును. (4) జ్వరమును తగ్గించును. ఈ వివరాలు నాలుగు మందులగల 'అనాసిన్' నొప్పి నివారణకు చాలామంచిది. ఎల్లప్పుడూ గృహమందు 'అనాసిన్' వుంచుకోండి.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

TEL. W 53 B

ఆంధ్రసచిత్రవారపత్రికలో

18-11-59 సంచికనుంచి

హరివంశం

కొత్త సీరియల్

సంస్కృతంలో భారతోత్తరభాగంగా వేదవ్యాసులు హరివంశం రచించారు. దాన్ని ప్రబంధ ప

గంటల పంచాంగం

వికారినామ సం॥ కార్తీక శు॥ దశమి 1959 నం॥ నవంబరు 10 మంగళవారం మం॥ దశమి 6-35 పూ॥ భా॥ రా॥ 1-10 వ్యా॥ 6-54 ల 8 16 తు.
తు॥ ఏకాదశి నవంబరు 11 బుధవారం బు॥ ఏకాదశి 7-31 ఉ॥ భా॥ రా॥ 8-1 వ్యా॥ 11-31 ల 13-14 తు.

ఆంధ్రపత్రిక

ఉదయమే మనం
సరివర యుపాయము తన మనంబున తగిన దా
పొరుటకు నవి పేయుటకునికి
పరరాయణము సరసుదరి పతిముల కెల్లన్
(మహాభారతము

వికారినామ సం॥ కార్తీక శు॥ దశమి
మంగళవారం

ప్రజాసోషలిస్టులు

కాంగ్రెస్‌తో సహకరించడమూ, మానడమూ అనే అశ్రుమోదాదాపు పదిగంటల సేపు తర్జనభర్జన చేసిన ప్రజాసోషలిస్టుపక్ష రజతోత్సవ సమావేశం సహకరించే అవకాశం ఏమాత్రం లేదనే చివరకు తీర్మానించింది. "జాతీయ శ్రేయస్సాధన, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే కొన్ని ప్రాథమిక సూత్రాల విషయంలో ఏకదృక్పథం వున్నప్పటికీ, ప్రధానమైన విధానాలను రూపొందించడంలోను, వాటి కార్యాచరణకు తగిన విధానాలు అనుసరించడంలోను భేదాభిప్రాయాలు వున్నవనే విషయం మరచిపోకూడదు" అని బొంబాయి మహాసభ ఆమోదించిన ఈ తీర్మానం వ్యక్తీకరిస్తున్నది. ప్రజాసోషలిస్టుపక్ష జాతీయ కార్యవర్గం తయారు చేసిన తీర్మానానికీ, చివరకు సర్వసభ్య సమావేశం ఆమోదించిన తీర్మానానికీ ఎక్కడా పోలికే లేదు. కార్యవర్గం తయారుచేసిన తీర్మానంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలమీద భేదాభిప్రాయాలు తగ్గిపోయినవిగాని, వాటి ఆచరణ పద్ధతుల మీద మాత్రం పాత విభేదాలు యథాప్రకారం వున్నవన్నారు; పర్యవసానంగా తీర్మాన స్వరూపం, స్వభావం ఈ విధంగా మారిపోయిందంటే, ప్రజాసోషలిస్టు పక్షానికి చెందిన నాయకత్వంలో ఏవిధమైన అస్తవ్యస్త ధోరణులున్నదీ స్పష్టపడుతుంది.

"కాంగ్రెస్‌కు మనకు చాలా భేదాభిప్రాయాలు వున్నప్పటికీ, ఉభయులూ అంగీకరించేవుంటాయి కూడా వున్నవి; పూర్తిగా గాకపోయినా, కొంతవరకైనా ప్రజాసోషలిస్టులు ఏకీభవించి సహకరించే పార్టీ అనేది దేశంలో ఏదైనా వుంటే అది కాంగ్రెసనని చెప్పాలి; అందుచేత కాంగ్రెస్‌లో కలవకపోయినా ఉభయపక్షాలమధ్యా సహకారం వుండవచ్చు" అని ఈ సమావేశంలో శ్రీ అశోక మెహతా చేసిన ప్రసంగాన్నిబట్టి ప్రజాసోషలిస్టు నాయకులు, దాని సాధారణ సభ్యులకు మధ్యవున్న వ్యత్యాసాలను అవగాహన చేసుకోనిచ్చు. ప్రస్తుత విపరీత పరిస్థితులనుబట్టి తమ పక్షం కేవలం రానున్న ఎన్నికలనే దృష్టిలో పెట్టుకుని పనిచేయరాదు, పరిస్థితులు ఇదేవిధంగా వుంటే అసలు ఎన్నికలు జరుగుతాయో లేదో కూడా అనుమానమని భయపెట్టి పార్టీ అనుచరులందరూ ద్వేషదృక్పథాన్ని, దేశ శ్రేయస్సాధనకు అనువైన దృష్టి అలవరచుకోవాలని శ్రీ మెహతా చేసిన ప్రత్యేక విజ్ఞప్తి కూడా పనిచేయలేదు. ఆఖరుకు శ్రీ అశోక మెహతా అభిమతానికి వ్యతిరిక్తమైన తీర్మానమే నెగ్గింది.

ప్రజాసోషలిస్టులు తనలో చేరినా చేరకపోయినా కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకు ఒకటే. పార్టీగా కాంగ్రెస్‌లో చేరిపోవాలనే భావం ఏకొందరు నాయకులలో కలిగినా అది పార్టీ ఒక విధంగా ఆ బలహీనతనే తెలియజేస్తుంది; దేశ ప్రజాహిత జీవితంలో ఆ పార్టీకి ఒక వ్యక్తిత్వం లేదనే బుజువవుతుంది. వ్యక్తిత్వం పెంపొందజేసుకోలేని పక్షమూ ఎన్నటికీ ప్రజల అండదండను పొందలేదనే భావించవలసి వుంటుంది.

ప్రజాసోషలిస్టుపక్షం ఎందుకు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోలేకపోయిందో వివరించడానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ బొంబాయి సమావేశంలో ప్రయత్నించారు. ఆవడి సభలో ప్రధాని నెహ్రూ హఠాత్తుగా కాంగ్రెస్ చేత ఆమోదింపజేసిన సోషలిస్టు తీర్మానం కారణమైనట్లుగా వారు అభిప్రాయపడ్డారు; ప్రధాని నెహ్రూ పైనుంచి ఆదేశించారు కాబట్టి కాంగ్రెస్‌వారు సోషలిస్టు తీర్మానం ఆమోదించారుగాని అసలు వారిలో ఏదో హృదయపరివర్తనమన్నది వచ్చినందు వల్లమాత్రం కాదని విమర్శించారు. ఏనాటికైనా కాంగ్రెస్ ప్రజాసోషలిస్టులతో కలవాలిగాని, కాంగ్రెస్‌లో తాము కలిసేదిలేదనీ, దేశంలో సామ్యవాద వ్యవస్థ స్థాపనకు ప్రజాస్వామ్య నియంత్రణగా వ్యవహరిస్తున్న ప్రధాని నెహ్రూ తీవ్ర ప్రతిబంధకంగా వున్నారనీకూడ శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఇప్పటికి పాతికేళ్లనుంచి పని చేస్తున్నప్పటికీ పాత కాంగ్రెస్ సోషలిస్టులుగాని, ప్రస్తుత ప్రజాసోషలిస్టులుగాని దేశానికి ఏవిధమైన సామాజిక వ్యవస్థ ఏర్పడితే శ్రేయస్కరమో నిర్ణయించ లేకపోయినారు; ఒక నిర్దిష్టమైన ఆశయాన్నిగాని, ఆచరణసాధ్యమైన కార్యక్రమాన్నిగాని వీరు చూపలేకపోయినారు. అదనుదొరికినప్పుడల్లా ప్రతిపాదిస్తున్న పరిపాలనా వికేంద్రీకరణ ఆశయ స్వరూపాన్నైనా వీరు ఇదమిత్థమని ఇప్పటివరకూ నిర్వచించివుండలేదు. సర్వోదయ సిద్ధాంతాలతో మేళవించిన సామ్యవాద వ్యవస్థస్థాపనే తమ పరమాశయమని చెప్పే శ్రీ జయప్రకాశ్ ఆ పద్ధతి సాధించదని కైనా ప్రజాసోషలిస్టు పార్టీకి ఎందుకు నాయకత్వం వహించరో బోధపడదు.

ఉద్యోగాల వయస్సు పరిమితి నిబంధనలు

మైసూరులో మార్పులు

బెంగుళూరు, నవంబరు 6: ఉద్యోగాలకు దరఖాస్తులుపెట్టే అభ్యర్థులలో అభివృద్ధిచెందిన తరగతుల అభ్యర్థులు వయస్సు 25 సంవత్సరాలకు మించరాదనీ, ఇతరవర్గాల తరగతుల అభ్యర్థులకు 28 సంవత్సరాలకు మించరాదనీఇప్పుడు అమలులో ఉంటున్న నిబంధనను సవరించాలని మైసూరు మంత్రివర్గం నేటి సమావేశంలో నిర్ణయించింది. ఇకనుంచీ ఈ రెండు తరగతుల అభ్యర్థుల వయస్సు 28 సంవత్సరాలకు మించరాదు. రెండుతరగతుల అభ్యర్థులకూ ఈమార్పు వర్తిస్తుంది.

షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు మాత్రం ఇప్పటి మాదిరిగానే 30 సంవత్సరాలకు మించరాదనే నిబంధనయే అమలులో ఉంటుంది.

జాతీయ యునిఫాం ఉద్యోగాలకు దరఖాస్తులుపెట్టే వివిధ తరగతుల అభ్యర్థులూ 35 సంవత్సరాలూ షెడ్యూల్డు తరగతులూ జాతుల అభ్యర్థులకు 37 సంవత్సరాల వయస్సు మించరాదు.

శాస్త్రీయ వ్యవసాయం-2

ఇంటెడుపని; ఇల్లాలితోడ్పాటు

శ్రీ వి. వి. నరసింహారావు

పొలాలను ఎప్పుడు ఎలా హలాలతో దున్నాలి? ఏ సమయానికి ఎలాంటి పంటలు వేయాలి? వగైరా ప్రశ్నలకు సంబంధించిన విజ్ఞానం సంప్రదాయంగా మన రైతులకు వుంది. అందులో ప్రకృతి పరిణామాలనుబట్టి అనుభవంతో పొందగలుగుతున్న శాస్త్రజ్ఞానంకూడా వుంది: అది తండ్రినుంచి బిడ్డకు నిత్యజీవితంలో కార్యాచరణద్వారా లభిస్తున్నది. అవిధంగా వ్యవసాయము నేడు ఒక వృత్తిగా కుటుంబాలవారిగా వంశపారంపర్యంగా మనదేశంలో అభివృద్ధిచెందింది.

రైతు కుటుంబాలలో కేవలం సంప్రదాయిక విజ్ఞానమేకాదు. దీనికి అనుబంధంగా, అర్థకరంగా స్వయంపోషకత్వం. అవసరాలలో స్వయంసంపూర్ణత్వంకూడా వ్యవసాయానికి సమకూడింది: పంటలకు, పశుపోషణకు, రైతు కుటుంబానికి అవి నాభావ సంబంధం సాంఘికంగా, ఆర్థికంగా నెలకొన్నది. అదే నేటికీ రైతుకుటుంబాలను జీవకళతో నిలబెడుతున్నది.

రైతు కుటుంబం దృష్టినుంచి చూస్తే పశుపాలం పని అనేది సంపత్తిరంలో కొన్ని నెలలు మాత్రమే పనులు తగ్గినంలో వుండవచ్చు. గున్నపెంపు, బలంచేయడం, విత్తడం, కలుపు తీయడం, పంటను కోసిపండించడం, నూర్చడం, పంటను ఇంటికి చేర్చడం వగైరాలు కనిపిస్తూ కొన్ని నెలలో పూర్తి కావచ్చు. కానీ ఈ పనులన్నీ జరగకముందు, అవి జరిగినప్పుడు, జరుగుతున్నప్పుడు కూడా వ్యవసాయానికి కావలసిన సన్నాహాలు చేసుకోవడంలో రైతు కుటుంబం నిరంతరం నిమగ్నమై వుంటుంది. దీనిలో పశుపోషణ అంతర్భాగంగా వుంటుంది. కుటుంబజీవితం దీనికి ముడిపడి వుంటుంది.

పొలం దున్నడానికి ఎద్దు తోపాటు వాగలి, కాడి, పగ్గాలు కావాలి. విత్తనాలు జల్లడానికి రకరకాల గరకరాలు కావాలి. అలాగే కలుపు తీయడానికి, కోత కోయడానికి, మామూలుకు, పంటలు ఇంటికి చేర్చడానికి కూడా చేసుకోవలసిన సన్నాహాలలో కిమ్మరి, వడ్రంగి వ్యవసాయకూలి సహాయం తీసుకోవడం ఒక పాలు: స్వయంగా తాళ్లు పేనుకోవడం, మోకులు, పగ్గాలు వెడుకోవడం సందుల మరమ్మత్తు ఒక భాగం. విత్తనాలను జాగ్రత్తపరచడం, వానిని అదుపుకు పిడ్డించేసుకోవడం ఒక పంతు అవసరం సమయంలో తగినంత మంది కూలీలను పిలిపించడం, వారిచేత పనులు చేయించడం ఒక భారం: పొలంలో పంట కాపలా, చేనుకు మెరకా పల్లాలు తీయడం. గట్టు చేయడం, గుట్టు కట్టడం, నీరు పెట్టడం, అదుపుకు తగిన ఎరువు వేయడం ఒక శిక్షణ: ఇంగులో ఎక్కడికి మనహాయింపు అయినా, నిర్మిత్యం చేసినా, దురుకు దరం చూపకపోయినా చేలో ఏదైన పంట పండదు. పండినా చేతికిరాదు. వచ్చినా తగినంతిరాదు.

అలాగే పశుపోషణకూడా: గోజాతి పశువులన్నిర్ల భాగుకేతి. పేడ, తొక్కడుగడ్డీ తీసి వేయడం: మేత తీసుకురావడం, కుడితిపెట్టడం, పాలు పితకడం: పశువులకు దాణా: నీళ్లు పెట్టడం, శుభ్రంగా కడిగడం. వాటికి కావలసిన కిట్టు గొయ్యలు పాలు పుతీట్లు జాగ్రత్తపరచడం, దొడ్డి శుభ్రంగా వుంచడం వగైరాలన్నీ రైతుకుటుంబానికి చేతనిండా వుండే పనులు. ఇంగులో భార్యా సహాయం, బిడ్డల సహాయం కూడా రైతుకు పూర్తిగా వుండవు. గేదెకు కుడికి పోయడంలో ఇల్లాలి శ్రద్ధవల్ల పాడికుండ నిండుతుంది. చావడి నుంచి గొడ్డును ఇంటికి కుడితికి తోలుకు వచ్చేబిడ్డ; పాలయినాదవున్న ఎడ్లకు సమయానికి మేతవేసి, నీళ్లు పెట్టగల కొడుకు; ఎడ్లదాణాగా ఉలవలు వుడికించి, ఉప్పు తివుడుకలిపి బుట్ట లో తండ్రికి అందచ్చే కూతురు; శ్రద్ధగా పాలబిందెను కడిగి నుంచి నీళ్లను పొసిలి తూతివేసి, పగ్గంతాడు ఓగించి పొలం వచ్చి మానుకు రెండు పూటలా సమయానికి చేతికిచ్చే కొడలుకూడా వ్యవసాయపు పనులలో భాగస్వాములే: చేలో ఎంత పంట వచ్చింది వగైరా వివరాలు క్షుణ్ణంగా తెలిసివుంటుంది. కనక నే మొగవాడు గ్రామాంతరం పని మీద వెళ్లినా, పొలేర్లకు పొలంపనులు పురమాయించడం, పశువును మేపించడంకూడా మగువలకు తెలిసిన పని. వీరికు దురదృష్టవశాత్తు భర్త మరణించినా వ్యవసాయం చేయించగల పతా వున్న రైతు మగువలుకూడా వున్నారు. ఇది వ్యవసాయవృత్తిలో రైతు కుటుంబాలకు వున్న స్వయం సంపూర్ణతకు తిరుగులేని తార్కాణం.

ఇలా రైతు కుటుంబాలలో వున్న స్వయంపోషకత్వానికి స్వయం సంపూర్ణత్వానికి మూలసూత్రం సాంప్రదాయిక విజ్ఞానం. దానినే మనవారు సాంకేతిక పరిజ్ఞానం (టెక్నికల్ నోహా) అని అంటున్నారు. ఇది కేవలం అర్థసంబంధమైనదికాదు, అభ్యాసంవల్ల వ్యక్తమయినది కూడా. అనుభవపూర్వంగా దర్శనం చేసుకున్నది. అందువల్ల నిజమైన రైతు పడుతూనే భూమి లక్షణాలు గ్రహించగలడు. చూస్తూనే పంటల తీగను పొల్చగలడు. కదలికను గమనిస్తూనే ఎడ్ల పనితనాన్ని వూహించగలడు. కొమ్ములు, పొదుగు వగైరాలు పరిశీలిస్తూనే పశుజాతి మంచి చెడ్డలు నిర్ధారణ చేయగలడు. ఆతురజ్ఞానం లేకపోయినా రైతులకువున్న ఈ సాంప్రదాయిక విజ్ఞానం, (సాంకేతిక పరిజ్ఞానం) వారి జీవితాలకు పెట్టనికోటగా, తరిగని పెట్టుబడిగా వుంటున్నది.

అందువల్లనే పండితా, పంపకపోయినా తిన పొలాలను రైతు నిర్లక్ష్యంచేయడు. పొలంయిచ్చినా, ఇవ్వకపోయినా పొడిపశువులను వదలిపెడడు. దున్నినా, దున్నకపోయినా ఎడ్ల పోషణను మానడు: ఎండాకాలమైనా వానకాలమైనా, ప్రకృతిలో వచ్చే కాలమార్పులనుబట్టి తనకుగల సంప్రదాయమైన అనుభవజ్ఞానంతో వ్యవసాయం చేస్తూవుంటాడు: ఇలా అనుభవజ్ఞానంతో కూడి మనస్సుప్రవృత్తి, అభిలాష, ఉత్సాహం వున్నందువలనే కుటుంబ వ్యవసాయం మన దేశంలో అభివృద్ధిచెందింది.

కాని శాస్త్రీయవ్యవసాయం చేయాలనే శాస్త్రజ్ఞులు, నిపుణులు కూడా రైతుకు గల ఈ అనుభవజ్ఞానాన్ని, మనస్సుప్రవృత్తిని గుర్తించడంలేదు, గుర్తించినా తగిన ప్రాధాన్యత మివ్వడంలేదు. అతురజ్ఞానంతో పొలాలను లోతుగా దున్నడంద్వారా భూపారాన్ని పంటలకు హెచ్చుగా అందజేయవచ్చునని సూత్రం నిపుణులు చెబుతున్నారు. అన్ని పొలాలను, అన్ని పంటలకు అలా లోతుగా దున్నవలసిన అవసరంలేదని రైతులు అనుభవజ్ఞానంతో చెబుతున్నారు. రసాయనికి ఎరువులు విరివిగా వాడి హెచ్చు పంటలు పండించాలని శాస్త్రజ్ఞులు ప్రచారం చేస్తున్నారు. పశుపోషణను విస్మరించి, వానిద్వారా లభించే సహజమైన ఎరువులని కాదని, రసాయనిక ఎరువులకు మోజు చూపితే, ఎంతో హెచ్చుపండినా లాభమేమిటని ఆర్థికదృష్టినుంచి రైతు ప్రశ్నిస్తున్నాడు. యంత్రాలతో వ్యవసాయంచేయాలని నిపుణులు వాదిస్తున్నారు. కాని తినవసరువులు ఏమైనాసరే తమమీద ఆధారపడిన కూలీలు యేమి కావాలి? యంత్రాలకు పెట్టుబడి ఎంతికి అని రైతు ఆలోచిస్తున్నాడు.

అలా రైతుల అనుభవజ్ఞానానికి, నిపుణులశాస్త్రజ్ఞానానికిమధ్య ఈ వాదు వ్యవసాయాన్ని గురించి విరివిగా తర్కవిర్జనలు జరుగుతున్నాయి. అంతేకాదు, ఆతురజ్ఞానంతో, శాస్త్రీయజ్ఞానంతో నిపుణులు చేస్తున్న సూచనలు, ప్రతిపాదనలు అన్నీ కాకపోయినా, కొన్ని అయినా పూర్తిగా మనవనికి నిరుపయోగమని అతురజ్ఞానంలేని రైతులు సాంప్రదాయకవిజ్ఞానంతో చెబుతున్నారు అనుభవంలో నిరూపిస్తున్నారు. వ్యవసాయశాఖవారు సప్లయి చేసే కొన్నింకొలతలేరుకం విత్తనాలు మొలకలెత్తకపోవడం; రసాయనిక ఎరువులు వేసినా కొన్నిపొలాలు పండకపోవడం ఉదాహరణగా చూపుతున్నారు. అవిధంగా రైతుల అనుభవజ్ఞానం చాలా సందర్భాలలో శాస్త్రజ్ఞానంమీద విజయాన్ని సాధిస్తున్నదనిపించడం వల్ల కి అందరికీ అనిపిస్తూవుంది. సాంప్రదాయబద్ధమైన మన కుటుంబ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, అభివృద్ధి చేసుకోవడం అర్థికంగాను, సాంఘికంగాను మంచిదని.

సేనలు తొలగించాలని చైనాకు భారత్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

భారతప్రభుత్వపు నిరసనపత్రంతో పాటు ఒక చిన్న పటికను జతపరచి పంపారు. చాంగ్ చెన్మో లోయలో చైనాసేనలు జరిపిన గురుతింపై అక్కడి భారతబృందం రెండవవాయకు పంపిన సమాచారం అందులో వుంది. బాధ్యతగల అధికారి, చాంగ్ చెన్మో గుస్సంఘటనను కళ్లారా చూచి పంపినవారు లేరని అని భారత్ తెలియజేసింది. ఆ గుస్సంఘటనపై చైనాకథనం సత్యదూరమని తాము జరిపిన విచారణతో తేలిపోయిందని భారతప్రభుత్వం ప్రకటించింది. భారతీయులే ఎక్కువగా మరణించడంచే భారతబృందం జాడి చేసినట్లు బుజువౌతున్నదని చైనా చేసిన నిర్ణయం మహా విపరీతమైనదని అర్థరహితమైనదనీ చైనా అభిప్రాయంలో తాము ఏకీభవించలేదని చెప్పింది. కొండపైన చైనా సైనికులు ఏర్పరచుకొని ఫిరంగులు ప్రేల్చితే, చేతిబాంబులు విసిరితే ఎక్కువమంది మరణించారని, అందుచేత అసలు సత్యం చైనా చెప్పినదానికి విరుద్ధమైనదని భావించవలసిందే.

భారత గస్తీ బృందంవారు ఎన్నడూ గుర్రాలకుగాని దిగడం లేదన్నది. కైఫిల్సుమాత్రమే చేతిపరించి దిగకుండా పూర్తి అనుకూల పరిస్థితిలోవున్న భారతి బామక బృందం, కొండపైన ఫిరంగులతో, పూర్తిగా సాయుధులై అత్యధిక సంఖ్యలో వున్న చైనాసైన్యంపై కాల్పులు జరిపిందని చైనా చెప్పడే సూత్రమాత్రం డెన్వడూ నమ్మబోడన్నాడు.

నిరసనపత్రం పాఠం

అక్టోబరు 26 వ తేదీన చైనా పంపిన నిరసన పత్రానికి సమాధానంగా భారతప్రభుత్వం నవంబర్ పాల్గవ తేదీన పంపిన లేఖ పాఠమిది:

"లడాక్ దురంతంపై భారతి రాయబారికి చైనా ప్రభుత్వం అందజేసిన నిరసన పత్రంలోని అంశాలు, వాటిని పట్టిస్తూ చైనా విదేశాంగశాఖ చేసిన సుదీర్ఘ ప్రకటన నిజానికి పూర్తి విరుద్ధంగా వున్నందుకు భారతప్రభుత్వం తెలియచేస్తున్నది. ఈవిషయమై భారతప్రభుత్వం సమగ్ర విచారణ జరిపింది అక్టోబరు 20 21 తేదీలలో జరిగిన ఘటనలపై భారతి పోలీసు బృందం రెండవవాయకునివద్దనుంచి రిపోర్టు తెప్పించింది. ఈ పోలీసు బృందం పైనే చైనా దాడి జరిపినదని చెప్పి, ఈ బృందమే ఏమీ కాపులేక పారిపోవడానికి తిరిగివచ్చింది. ఈ ఆఫీసరు నివేదికను నిరసనపత్రంతో జతపరచినాము. భారతి బృందానికి నాయకత్వం వహించిన ఈ నామాని వీరమరణం పొందాగా. భారతప్రభుత్వం జరిపిన దర్యాప్తుబట్టి చైనాకథనం అబద్ధాలపుట్ట అని తేలిపోయింది. చైనా ఆరోపణలను తోసిపుచ్చి తిప్పగు.

చాంగ్ చెన్మో లోయలో చైనా దళాలలో ధాటిగా కాల్పులుజరిపే ఒకదళం ఒకకొండపై స్థావరాలు ఏర్పరచుకొని వున్నది. మరొకటి కూడ ప్రక్క చాంగ్ చెన్మోనదికి అడ్డంగా పొంచివున్నది. భారతి గస్తీబృందం కేవలం ఆత్మరక్షణార్థం ఎదురుకాల్పులు జరిగింది. చైనాదళాలు కేలక ప్రదేశాలలో పొంచివున్నందున, శిక్షితమైన ఆయుధాలను అని కలిగివున్నందున వారిపై భారతి గస్తీబృందం ఆధిక్యత ఎన్నటికీ కలిగిందలేదు. అందుకు ఎట్టి ఆధారాలేదు.

అక్టోబరు 21 వ తేదీ "సంఘర్షణ" లో చైనా సైనికులకు కలిగిన నష్టాన్ని చైనాప్రభుత్వం స్పష్టంగా చెప్పనే లేదు.

ఇక పరిహార్దుసంగతి. భారత్-చైనా పరిహార్దు సంప్రదాయ సిద్ధమైనది. సర్వేశాఖవారు ప్రచురించిన అధికారపటాలలో పరిహార్దును స్పష్టంగా, లక్ష్యత్మకంగా గీసివున్నారు. ఈ పరిహార్దుపై ఎటువంటి సందేహాలను ఎవ్వరూ వ్యక్తపరచి వుండలేదు.

గత కొలది సంవత్సరాలుగా భారతప్రధాని తివదేశపరిహార్దునిదోప్పమనగా ఖండితంగా తిరుగుతూ వచ్చారు. దీనిపై చైనా ప్రభుత్వం సంవత్సరాల తరబడి ఒక్క మాట్లాడినా, ఒక్కమాటైనా వివర్మించలేదు ఉన్నట్టండే చైనా పటాలలో కొన్ని భారతి ప్రాంతాలు తున్నాగు. అవిధంగా రైతుల అనుభవజ్ఞానం చాలా సందర్భాలలో శాస్త్రజ్ఞానంమీద విజయాన్ని సాధిస్తున్నదనిపించడం వల్ల కి అందరికీ అనిపిస్తూవుంది. సాంప్రదాయబద్ధమైన మన కుటుంబ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, అభివృద్ధి చేసుకోవడం అర్థికంగాను, సాంఘికంగాను మంచిదని.

చోటభారతబృందాలు యథాస్థితిని భంగపరచినవని అక్టోబర్ 25వ తేదీన చైనా విదేశాంగశాఖ చేసిన ఆరోపణను భారతప్రభుత్వం తిరస్కరిస్తున్నది. చైనాకు చెందిన ఏ ప్రాంతాన్ని భారతిబృందం ఆక్రమించుకోవలేదని చైనా గ్రహించాలి.

సెప్టెంబర్ 26 వ తేదీన ప్రధాని నెహ్రూ శ్రీ చౌకు వ్రాసిన లేఖలో సంప్రదాయ సిద్ధంగా వస్తున్న భారత ఈశాన్య సరిహద్దులను 12, 13, 14, 15, 16 పాయింట్లలో నిర్వచించి వున్నారు దీనిపై అప్పుడప్పుడు మెక్‌మాహాన్ రేఖగా వ్యవహరిస్తున్నారు. దీనికి దక్షిణంగా వున్న ఏ ప్రాంతాన్ని చైనా కోరినా అది అర్థరహితమని శ్రీ నెహ్రూ లేఖ నిరసించేవున్నది. చైనా దాడి ఈ ప్రాంతాలలోనికి చొచ్చుకొనివస్తే భారతిధూభాగంపై కావాలని, బుద్ధిపూర్వకంగా దురాక్రమణ జరిపినట్లుగా పరిగణించవలసి వస్తుంది.

భారత్-చైనాకు సంప్రదాయంగా వుంటున్న పరిహార్దును గుర్తించడానికి భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా వున్నది. అయితే ఈ పరిహార్దు తూర్పుభారతి అంతర్భాగంగా వున్న లడాక్‌ను, మరికొన్ని ప్రాంతాలను చైనా భూభాగంగా చూపే ఏ పరిహార్దునూ భారత్ పనేమీరా అంగీకరించదు. అనేక సంవత్సరాలుగా ఈ పరిహార్దు ప్రాంతంలో శాంతి విఘాతిల్లినది. చైనాలనేవలే దురాక్రమణకు దిగి శాంతికి చిచ్చుపెట్టినవి. సంప్రదాయ సిద్ధమైన పరిహార్దును గౌరవించకు తా, ఏవో ప్రాంతాలు తమకు చెందాలని ఊహించి, అనివార్యమై, అత్యవసరతి కార్థం తిప్పితే బలప్రయోగానికి దిగరాదనే సూత్రాన్ని పాటించక చైనాదళాలు కాల్పులు జరిపినవి. సరిహార్దులలో యథాస్థితిని కాపాడడానికి ప్రధానమైన పై నియమాలను చైనాదళాలు పాటించి వున్నట్లయితే భారత గస్తీ పోలీసులు దుర్మరణంపాలై వుండేవారు కాదు.

భారతప్రభుత్వం లక్ష్యం శాంతి అని సమస్త ప్రపంచం గుర్తించింది. అంతర్జాతీయ వివాదాలను యుద్ధ పద్ధతులలో పరిష్కరించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందన్న విషయంకూడా జగద్విదితం. స్వాతంత్ర్య సమరాన్నవలే భారతిప్రజలు శాంతిమార్గాల నవలంబించి వున్నారు. చైనా ప్రభుత్వం పట్ల, ప్రజలపట్ల భారత్ ఎల్లప్పుడూ మైత్రినే ప్రదర్శిస్తున్నది. చైనా, భారతదేశాల క్షేమానికి, ఆసియాలోను. మొత్తం ప్రపంచంలోను శాంతికి విభిన్న ప్రభుత్వ వ్యవస్థలకల చైనా, భారత్ లమ్యాస్నేహం ప్రభావిల్లాలని భారతీయులు, భారత ప్రభుత్వము గుర్తించినందు వల్ల కి చైనాతో మైత్రితో మెలపడుతున్నాము. చైనాతో స్నేహహృదయకే కొన్ని సంవత్సరాలుపాటు పడినాము. భవిష్యత్తులో కూడా చైనా, భారత్ లమ్యాస్నేహబంధాలు దృఢతరం కావాలని ఆశించాము. కాని ఉభయ దేశాల మధ్య శాంతికి, మైత్రికి ముప్పువాటిల్లే పరిస్థితి ఏర్పడినందుకు చింతిస్తున్నాము.

మనము సమస్త శాంతియుత పరిష్కారంవైపు ప్రపంచం మొగ్గుతున్న సమయంలో, అమెరికా, రష్యాలు ప్రచ్ఛన్న యుద్ధాన్ని తుదిముట్టించేందుకు కాయశికులా పాటుపడుతున్న తరుణంలో భారతిపరిహార్దులో అశాంతి చెలరేగినందుకు భారతప్రభుత్వం మిక్కిలి విచారిస్తున్నది.

భారత్ తన దృఢ విధానానికి అనుగుణంగా అన్ని వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడానికి ఇకముందుకూడా ప్రయత్నించగలదు. అయితే దురాక్రమణ జరిగినప్పుడు భారతీయులు దానినిఅన్ని విధాలా ప్రతిఘటించక తప్పదు. భారతీయుల స్వాతంత్ర్యం కోసమే మహోద్యమం సాగించినట్లు వున్నారు. అట్టి స్వాతంత్ర్యానికి ఏమాత్రపు హానికలిగినా వారు ఊరకుండరు. అందుచేత చైనా ప్రభుత్వం భారత ప్రాంతాలనుంచి తన దళాలను ఉపసంహరించుకొని, స్వల్ప పరిహార్దు సమస్యలను శాంతివిధానాలలో పరిష్కరించ ప్రయత్నించగలదనిభారతిప్రభుత్వంవిశ్వసిస్తున్నది."

మద్రాస్‌లో సహకార సప్తాహం

మద్రాస్, నవంబరు 8: సహకార వ్యవస్థను సంపూర్ణముగా వినియోగించుకొని జాతి పునర్నిర్మాణమునకు తోడ్పడవలసినదిగా శనివారం నాడు సహకార సప్తాహమును ప్రారంభిస్తూ మద్రాస్ గవర్నరు శ్రీ బిష్ణురాం మేధీ రాష్ట్ర ప్రజానీకాన్ని కోరారు.

మద్రాస్ రాష్ట్రం సహకార వ్యవస్థలో ముందంజలో వుందనీ, ఆ అవకాశం తీసుకొని వ్యవస్థని అధికంచేసి ప్రజల జీవనప్రమాణం పెరుగుదలకు కృషిచేయాలనీ గవర్నరు చెప్పారు. పరిపతి సౌకర్యాలను 22శ్శ కోట్లరూపాయలకు పెంచాలని ఆ సౌకర్యాన్ని సహకార సంఘాలద్వారా పొందవలసిందిగా కూడా గవర్నరు కోరారు.

సహకారసంఘాల రిజిస్ట్రారు శ్రీ వి. బాలసుందరం రాష్ట్రంలో సహకార వ్యవస్థను వ్యాప్తిని సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పది సహకార సేద్య సంఘాలు వున్నాయనీ, ప్రతి అభివృద్ధి మండలంలో కనీసం ఒక సమిష్టి వ్యవసాయ సంఘమును ఏర్పాటుచేయ దలచినటు రిజిస్ట్రారు తెలియజేయగారు. తమిళనాడు సహకారయూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామి గవర్నరుకు స్వాగతము చెప్పారు.

పిల్లలు వినోదం. పంతులు



కాంగ్రెస్‌తో సహకారానికి పి. ఎస్. పి. వైముఖ్యం

విధానాలలో, ఆచరణలో విభేదాలు ఉన్నాయని రజతోత్సవసభ తీర్మానం

బొంబాయి, నవంబరు 8: తాము కాంగ్రెసుతో సహకరించి పని చేయటానికి సాధ్యం కాని విషయమని ప్రజా సోషలిస్టు పార్టీ నేడు తీర్మానించుకొన్నది.

విధానాలలోనూ, వాటిని ఆచరణలో పెట్టటంలోనూ విభేదాలు ఉన్నంతవరకూ, కాంగ్రెసులో సహకరించటం 'విచ్ఛిన్న శక్తులకు బలం తేకూర్చటానికీ, ప్రజలలో నిస్పృహను పెంపొందించటానికీ మాత్రమే తోడ్పడగలదని ప్రజాసోషలిస్టుపార్టీ అభిప్రాయపడుతున్నది.

ఈ పార్టీ రజతోత్సవ మహాసభ ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ విషయమై పార్టీ దేశీయ కార్యవర్గంలో అదిలో ఒక తీర్మానాన్ని తయారుచేసింది. ఆఖరికి అది కొన్ని మార్పులతో మహాసభ ముందుకు వచ్చింది. 10 గంటలసేపు సుదీర్ఘంగా చర్చజరిగిన మీదట అది ఆమోదింపబడింది.

"విధానాల విషయంలో విభేదాలు కొంతవరకూ సన్నగిలినప్పటికీ ఆచరణ విషయంలో ఇదివరకటి అంతరం అట్లాగే వుంటున్నందున," అని అసలు తీర్మానంలో వున్న వాక్యాలు ఈ తీర్మానంలో లేవు.

కాంగ్రెస్‌తో సహకరించటమనే ప్రస్తావనే తీర్మానంలో పనికిరానిది ఒటే, అధికారంలో వున్నపక్షం యొక్క వైఫల్యాలను మరింత తీవ్రమయిన భాషలో ఉల్లేఖించ గోరుతూ ఇంకొకటి సవరణలుగా మహాసభ కూడా నూగవోట్ల పైచేలుకు మెజారిటీతో ప్రతిపాదించింది.

మహాసభ ఆమోదించిన తీర్మానంలో ఇట్లావుంది: జాతీయతా, లౌకికతా ప్రజాస్వామ్యం మొదలైన కొన్ని ప్రధాన విషయాలలో కాంగ్రెసుకూ మరికూ ఒకేరీతిగా భావాలు వున్నప్పటికీ, విధానాలూ, వాటిని ఆచరణలో పెట్టటం ఈ రెండింటి విషయంలోనూ ఈ రెండు పార్టీలకూ విభేదాలు వున్నవనేది ముఖ్యంగా గమనించాలి.

అధికారంలో వున్నపక్షం వైఫల్యాల గురించి ఈ మహాసభకు మరోసారి తెలపవలసి వుంది. ఆపక్షం యొక్క అవసరత, పాక్షికతత్వమూ, అవినీతి దేశంలో అసంతృప్తిని ప్రజలలో నిస్పృహనూ కలిగించాయి. దేశానికి కలతలూ, వెలపలూకూడా అంతకంతకు అధికమవుతున్న అపాయాలను గురించి అపక్షం ప్రజలకు తెలపలేదు. దీనికి కారణం పెరగటానికి అవకాశం ఇచ్చింది. అపక్షం చెప్పేదానికీ చేసేదానికీ చాలా తేడా వుంటోంది. అపక్షంలోనే చాలామందికి నిరాశ కలిగిస్తున్న అన్యాయాలు ప్రజాస్వామిక సామ్యవాదంలో నే ప్రజలకు విశ్వాసం లేకుండా పొగొడుతోంది.

కమ్యూనిస్టుపార్టీపై విమర్శ

దేశ రాజకీయ ఆర్థికపరిస్థితి గురించి చేపిన ఈ తీర్మానంలో కమ్యూనిస్టు పార్టీ పాత్రను గురించి ఈ విధంగా వుంది:

కమ్యూనిస్టుపార్టీ ఇతరదేశాల అనుసరులకు మరుగులుత్తుతుందని మరొక పొరపాటు వల్లడయింది. మన పవిత్ర మాతృభూమిపై దురాక్రమణ జరిగిన సందర్భంలో ఆపార్టీ వహిస్తున్న వైఖరి, పలుకుతున్న పలుకులూ ఆపార్టీ మనకు అంతఃశత్రువని సూచిస్తున్నాయి. ఆపార్టీ తనవిధంగా మనజాతికి ఎన్నో పార్టులు ద్రోహంచేసింది. అరిత్యా దేశభక్తులకు దూరమైపోయిందని ఈ మహాసభ దృఢాభిప్రాయం.

స్వతంత్ర పార్టీ అభివృద్ధి నిరోధకత

స్వతంత్రపార్టీని అభివృద్ధి నిరోధకమైన పార్టీగా నిర్దిష్టంగా పేర్కొంటూ తీర్మానానికి ఒకరుతెచ్చిన సవరణను మహాసభ ఆమోదించింది.

మొట్టమొదట తీర్మానంలో ఒక 'జాతిపార్టీ' వచ్చిందనేగాని దాని పేరుకూడాలేదు. కాకపోతే అది స్వతంత్రపార్టీయేనని ఒక ప్రముఖుడు తెల్పారు.

ఇప్పుడు తీర్మానంలో స్వతంత్ర పార్టీనిగురించి ఇట్లావుంది: స్వతంత్రత అని మాయమాటలు చెపుతూ, స్వతంత్ర పార్టీ దేశంలో అసమానస్థితిలోవున్న కోటానుకోట్ల ప్రజలకు సమానతా స్వాతంత్ర్యం లభించకుండా చేయటానికి ప్రయత్నిస్తోంది. ప్రజలకు తమ భవితవ్యం విషయమై విశ్వాసం కడలించటానికు అటువంటిపార్టీ ఏర్పడటమే ఒక సూచన. ప్రజలలో ఆ విధంగా ఆ విశ్వాసాన్ని కడలనివ్వటం గొప్ప ముప్పుకు దారితీయగలదు. ప్రజల సమస్యలను పరిష్కరించ గలిగింది సామ్యవాదం వాదమే గాని ఆటుకాదు.

పునర్నిర్మాణ కార్యక్రమం

జాతీయ పునర్నిర్మాణానికి 16 అంశాలతో కూడిన ఒక కార్యక్రమం కూడా తీర్మానంలో పొందుపరచబడింది. ఇందులో సేనా సహకార సంఘాల స్థాపనకూ. విచ్ఛిన్నంగా ఏర్పడే వ్యాపారసాయక సహకారసంఘాలకూ, భూవసతికి గడిమ్మ ప్రమాణం నిర్ణయించేందుకూ ఈ పార్టీ సమ్మతి తెలిపింది.

కంపెనీలకు సంబంధించి మేనేజింగ ఏజెన్సీ పద్ధతిని రద్దుచేయాలనీ, లాభాల పంపిణీపై పరిమితులు పెట్టాలనీ పార్టీ కోరింది.

కార్మికుల విషయంలో త్రైపాక్షిక సమావేశాల నిర్మాణాలు అమలుజరిగేటట్లు చేయాలనీ, యజమానులకూ, కార్మికులకుతగాదాలు వచ్చినప్పుడు పుర్వత్తికి ఆటంకం కలగకుండా సత్వర చర్యలు తీసుకోవాలనీ, పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులు పాల్గొనే అవకాశం కలిగించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలనీ ఈపార్టీ కోరింది.

కనీసం గరిష్ఠ ఆదాయాలకు విపరీత వ్యత్యాసం లేకుండా చేయటానికి ఆదాయాలకు నిర్బంధ పరిమితులు పెట్టి దృఢంగా అమలు జరపాలని ఈపార్టీ సూచించింది.

ప్రస్తుతం దేశం మీదికి విరుచుకు వస్తున్న ప్రమాదాన్ని ప్రతి ఘటించటానికి ప్రజలను పుత్తేజితుల్ని చేసి సమీకరించటమే ఏకైక మార్గమని ప్రజా స్వామ్యంలోనూ, సామ్యవాదంలోనూ విశ్వాసంగల పార్టీలన్నీ గ్రహించాలనీ. ఇరతరపార్టీలు కలసిరాకపోతే ప్రజా సోషలిస్టుపార్టి ఒంటరిగానే అయినా అందుకు పూనుకొంటుందనీ తీర్మానంలో ఉల్లేఖించారు.

శ్రీ కాళేశ్వరరావుకు భార్యా వియోగం

హైదరాబాద్, నవంబరు 9: ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారికి భార్యావియోగము కలిగినదని తెలియచేయడానికివిచారిస్తున్నాము. శ్రీ కాళేశ్వరరావుగారి భార్య శ్రీమతి దుర్గాంబగారు కొంతకాలంగా అస్వస్థులుగావుంటున్నారు. పదిరోజులుగా మూత్రకోశవ్యాధి హెచ్చు అయింది ఇవాళ ఉదయం పన్నెండు గంటకు ఆమె కాలధర్మము చెందారు. ఆమె వయస్సు 75 ఎళ్ళు. ఆమె ప్రాణం పోయే సమయానికి ప్రక్కన ఆమె భర్త శ్రీ కాళేశ్వరరావుగారు, దత్తతపుత్రుడు డాక్టరు ఎ. మోహనరావు, ఇతర బంధువులు వున్నారు.

శ్రీ కాళేశ్వరరావుగారికి భార్యావియోగం సంభవించిన వార్త తెలియగానే డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాళేశ్వరరావుగారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.

శ్రీయుతులు కొనుప్రహ్మానందరెడ్డి, జె. వి. నరసింగరావు, యం. నరసింగరావు, ఉపసభాపతి కొండా లక్ష్మణ్, పి. రంగారెడ్డి, యన్. నరోత్తమరెడ్డి, రాజారామేశ్వరరావు, ఆత్మకూరి గోవిందరాజాచారి, గ్రోవిడ్డి లింగరాజు, మోచర్ల దత్తాత్రేయులు, స్వయంగా శ్రీ కాళేశ్వరరావుగారికి సానుభూతి నందజేశారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభ కార్యాలయం సిబ్బంది, ఇంకా అనేకమంది మిత్రులు గుర్గాంబగారి భౌతిక దేహానికి పుష్పమాలలు సమర్పించారు. ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హిమాయత్ నగర్ శ్మశానంలో అంత్యక్రియలు జరిగాయి.

రాజధానిలో రంగా జన్మదినం

హైదరాబాద్, నవంబరు 8: కాంగ్రెసు పాలన దేశంలో స్వాతంత్ర్యమును, ప్రజాస్వామ్యమును హాస్యాస్పదం చేసివేసింది. తిత్తిలితనంగా ప్రజలలో అవినీతి, నిస్పృహా ఆవరించాయి. అంగువలన జాతీయ సంస్థ నుండి తిప్పుకోవలసి వచ్చిందని శాసనసభ స్వతంత్రపార్టీ నాయకుడు డాక్టరు యం. చెన్నారెడ్డి చెప్పారు.

"కాపలనుగొట్టే గద్దలకు చేయటం స్వతంత్రపార్టీ లక్ష్యంకాదు. తమ పార్టీలో అధిక సంఖ్యాకులను తృప్తిపరిచే నిమిత్తం భూమికి గరిష్ఠపరిమితి పెంచాలని ఆలోచిస్తున్న కాంగ్రెసు పార్టీకి ప్రతీపసిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీగా స్వతంత్రపార్టిని విమర్శించే అర్హత లేదు" అని డాక్టరు చెన్నారెడ్డి అన్నారు.

రైతులు ఓబులగడి, జాలూరు నిరసనరంగంగారికి అభినందనలు తెలిపారు. జంటనగరాల స్వతంత్రపార్టీ కన్వీనరు శ్రీ ఆర్. బి. సుబ్బారావు వందనము లర్పించారు.

పరిష్కారానికి కృషిచేస్తా తోడ్పాటు

(1 వ పేజీ తరువాయి)

కీలకమైన ప్రాధాన్యాలను గురించి సవివరంగా వివరించి చెప్పేశాను. నేను విశ్వసించాను."

ఇలా రష్యా ప్రధాని ప్రసంగిస్తూవున్నప్పుడు దాదాపు రెండు వందలమంది రష్యా సైన్యాధిపతులు అక్కడ వున్నారు. కాని ఎవరూ ఆయన మాటలు వెనిని పడేటంత దగ్గరగా మాత్రం లేరు.

చైనాకు త్వరలోనే జ్ఞానోదయం కావచ్చు

పంత్ ఆశాభావం

న్యూఢిల్లీ, నవంబరు 8: భారతదేశీయ మంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ నేడిచ్చిన మాట్లాడుతూ కమ్యూనిస్టు చైనా రుమధ్యనుచేస్తున్నకొన్ని పనులు అల్లరి కనంగాను, బుద్ధి తక్కువగాను, వున్నాయంటూ దానికి త్వరలో జ్ఞానోదయం కలగ గలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఢిల్లీప్రాంతంలోని లోలి పంచాయతీకి పండిట్ పంత్ ప్రారంభోత్సవం చేస్తూ భారతదేశానికిసర్వశక్తులుఉన్నాయని, సైనికంగా తనను తాను అదిరక్షించుకోగలదని కూడా ఆయన అన్నారు: అయితే ఇలావున్న బలంకంటే ప్రజల సమైక్యత, దేశభక్తి అత్యవసరమని, జాతీయ గౌరవాన్ని నిలబెట్టుకోవడానికై సర్వత్యాగాలు చేయడానికి ప్రజలు సిద్ధంగా వుండాలన్నారు. అలా భావసమైక్యతను పెంపొందిచేసుకున్నప్పుడు దేశమంతరంతబలంగా వుండగలదని వివరించారు.

పంచాయతీలు, వాని ద్వారావున్న హక్కులను గురించి ప్రస్తావిస్తూ ప్రజారాజ్యం అనేమాత్రానికి పునాదులన్నీ పంచాయతీలలోనే వున్నాయన్నారు.

దేశంలో తక్షణ సమస్యగావున్న ఆహార సమస్యా పరిష్కారానికి అవిశ్రాంతంగా పడాలని అంటూ పంచాయతీలతో పాటు సహకార సంఘాలను అభివృద్ధి చేసుకొని, స్థానికుల అభిప్రాయాన్నిబట్టి సహకార సేద్యాన్నికూడా పెంపొందిచేసుకోవాలన్నారు.

కేంద్రపాలిత ప్రాంతంగావున్న ఢిల్లీ చుట్టూ 206 గ్రామాలు వున్నాయి. వీనికి మొత్తం 200 పంచాయతీలు ఏర్పాటైనాయి. ఇలా ఢిల్లీ ప్రాంతంలో పంచాయతీ పాలన నెలకొనడం ఇంతవరకు ఇదే ప్రథమం.

శ్రీ జగ్‌జీవన్‌రాంకు అస్వస్థత

హైదరాబాద్, నవంబరు 8: కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నేడు నాగార్జున సాగర్ నుండి ఇక్కడికి వచ్చారు. జలుబు, జ్వరంతో అస్వస్థతగా వున్నా ఆంధ్రప్రదేశ్ నిమ్నజాతి కార్యకర్తల సమావేశానికి వచ్చి క్లుప్తంగా మాట్లాడారు. మధ్యాహ్నం 3-30 లకు బయలుదేరి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

అమెరికా ఉక్కు కార్మిక సమ్మెసమాప్తి

పిట్స్‌బర్గ్, నవంబరు 9: సుమారు 6 లక్షలమంది ఉక్కు మిల్లుల కార్మికులు 116 రోజులు సమ్మె కొనసాగించిన అనంతరం నేటిఉదయం మళ్ళీ పనులలోకి వచ్చారు.

ఈ సమ్మెకు పూర్వం ఉక్కు మిల్లులు నారానికి 26 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలు తయారుచేసేవి. ఇప్పుడు మళ్ళీ ఈ స్థాయిని అందుకోడానికి ఆరువారాలు పట్టుతుంది. అటుతరువాత ఏడువారాలకు కార్మికులు తిరిగి సమ్మె కొనసాగించవచ్చు.

'ప్రపంచంలో చైనాకు వెలి'

భారత విదేశాంగ నీతి సాఫల్యం: శ్రీమన్నారాయణ భావం

గుర్గాం, నవంబరు 7: 'అంతర్జాతీయ వ్యవహారాలలో ఇప్పుడు చైనా పనిచేసినట్లు అయిపోయింది. సోవియట్ యూనియన్ ఎంతో ఏ దేశమూ కూడా ఈనాడు చైనాఅంటే పానుభూతి గానీ, సదభిప్రాయంగానీ చూపటంలేదు. భారతదేశ నిష్పాక్షిక విదేశాంగ విధానం ఫలితమే ఇది.' అని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

మనదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం విఫలం అయిందనే విమర్శలకు సమాధానమిస్తూ శ్రీ శ్రీమన్నారాయణ్ ఇంకా ఇట్లా అన్నారు: చైనా ఇట్లా నెలికొనగా, మనదేశం అంటే అన్నిదేశాలూ, వాటివాటరాజకీయ, ఆర్థిక ఉద్దేశ్యాలప్రమేయం లేకుండా, సదభిప్రాయం కల్లడించాయి. ఇది మన విదేశాంగ విధానం సమర్థనీయతకు నిదర్శనం. శ్లాఘనీయమైన ఏ రాజ్యతంత్రజ్ఞుడితోగానీ ఎట్టిసైనిక మైత్రి ఏర్పరచుకోన్నా, అందువల్ల మన స్వాతంత్ర్యతను అన్యథా వినియోగించవలసి రావటమే కాక, అంతర్జాతీయ వైషమ్యాలు అధికం కావటం జరుగుతుంది.

అందుచేత మన శాంతియుత సహజీవన విధానం అంతర్జాతీయంగా చూసినా, అంతరంగిక ఆర్థికాభివృద్ధి దృష్ట్యా చూచినాకూడా చాలా సముచితమైనది.

రాజకీయపక్షాలు దౌర్జన్యం విసర్జించాలి

దేశంలో దౌర్జన్యాలూ సంఘర్షణలూ ప్రజాస్వామ్యమార్గంలో క్రమబద్ధ ఆర్థికాభివృద్ధి సాధనకు అవరోధాలు. ఈ సంగతి ప్రతివారూ గ్రహించాలి. అన్నిరాజకీయపక్షాలూకూడా తమ తమ లక్ష్యాలసాధనకు దౌర్జన్యాన్ని అనుసరించకుని ఒక ఒప్పందానికి రావటం ఉచితం, అవసరం.

కొలంబో ప్రణాళిక గడువు పెంపు: అమెరికా సుముఖత

సెనెటర్ అలెగ్జాండర్ స్మిత్ సూచన

జకార్తా, నవంబరు 8: 1961 సంవత్సరంతో అంతమయ్యేకొలంబోప్రణాళిక గడువును పెంచే యోచనకు అమెరికా సుముఖంగా ఉన్నదని, సెనెటర్ శ్రీ అలెగ్జాండర్ స్మిత్ నేడు చెప్పినట్లు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ 11 వ తేదీన జోగ్ జకార్తాలో, సంస్థులస్థాయిలో ప్రారంభించుకొనున్న కొలంబో ప్రణాళిక సమావేశానికి హాజరయ్యేందుకు వెడుతూ శ్రీ స్మిత్ నేడు ఇక్కడకు వచ్చారు.

కొలంబో ప్రణాళిక దేశాలమధ్య, ముఖ్యంగా ఆఫ్రికా-ఆసియా దేశాల మధ్య అన్యోన్య సహకారాన్ని అమెరికా వాంఛిస్తోందనీ, ఈ దేశాలకు తమదేశం నిలైనసహాయంఅల్లా చేయగలదనీ శ్రీ స్మిత్ విమానాశ్రయంవద్ద పత్రికా విలేఖరులకు చెప్పారు.

జోగ్ జకార్తాలో ఈ 11 తేదీ నుంచి 14 వ తేదీవరకు 21 ఆసియా, పాశ్చాత్యదేశాల నాయకులు, కొలంబో ప్రణాళిక సమావేశంలో పాల్గొనిదక్షిణ ఆసియాదేశాల భావిసమస్యలను గూర్చి చర్చిస్తారు. ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

తాడువాయి దొమ్మినేరంలో "బెండపూడి సాధు" నిర్దోషి

రాజమండ్రి సెషన్సు జడ్జి తీర్పు: ఆరుగురు ముద్దాయిలకు శిక్ష

రాజమండ్రి, నవంబరు 8: తుని తాలూకా తాడువాయిగ్రామంలో కిందటి మేలో జరిగిన దాడి, దొమ్మి, హత్యానేరంలో "బెండపూడి సాధు" (32-వ ముద్దాయి) నిర్దోషి అని తూర్పు గోదావరి జిల్లా అదనపు సెషన్సు జడ్జి శ్రీ ఎ. ఎల్. నరసింహారావు 8 వ తేదీన తీర్పు చెప్పారు. ఆరుగురు ముద్దాయిలకు శిక్ష విధించి తరిమ్మూవారిని విడుదల చేశారు.

ఇవి రెండు అభియోగాలు. మొత్తం 32 కి మీద నేరం తగోపించారు. తాడువాయి గ్రామంలో శ్రీ దన్నపల్లి సత్యనారాయణమూర్తి ఇంటి మీద కిందటి మేలలో దాడి జరిగిందట. ఆ తరువాత దొమ్మి, హత్యలూ జరిగినవని నేరారోపణలు వచ్చాయి.

ఈ అభియోగంలో 1, 2, 3, 5, 7 ముద్దాయిలు జగతా సింగరయ్య, రెడ్డి నుల్లయ్యదొర, దూగరాజు చిన్నయ్య, పెంకి పిన్న, పుల్లంభోట చిన్నదొరా అనే ఇంగరయ్యగారలకు తలా సంవత్సరం కఠినశిక్ష అదనపు సెషన్సు జడ్జి విధించారు. 6 వ ముద్దాయి పిన సాల నూకరాజు రెండు నిబంధనల ప్రకారం నేరం చేసినట్లు నిరూపించి రెండేసి సంవత్సరాల కఠిన శిక్ష విధించారు; రెండు శిక్షలనూ ఏకకాలమందు అనుభవించాలి. 32 వ ముద్దాయి 'బెండపూడి సాధు' అనే ప్రసిద్ధిగల ఉప్పర పల్లి వెంకట బ్రహ్మానంద మహాప్రభే నేరాన్ని బెండపూడి సాధు ప్రోత్సహించాడన్న ఆరోపణ ఋజువు కాలేదంటూ 'బెండపూడి సాధు నిర్దోషి' అని అదనపు సెషన్సు జడ్జి తీర్పుచెప్పారు. మిగతా ముద్దాయిలను కూడా వదలివెయ్యవలసినదిగా ఆదేశించారు. పోతే శ్రీ దన్నపల్లి సత్యనారాయణ మూర్తి దొరగుమాకి కొల్చినంగున ముగ్గురు ముణేంద్రారన్నది రెండవ నేరం. ఆత్మరక్షణకోసం తుపాకి కాల్చాడనే వాదనను జడ్జి అంగీకరించి శ్రీ సత్యనారాయణ మూర్తి దొరను వదలిపెట్టవలసినదిగా ఆదేశించారు. నేరారోపణల అర్థపరిశీలన శ్రీ కె. ఎస్. హనుమచ్ఛాస్త్రిగారు ముద్దాయిల తరఫున మొదటి నేరంలో శ్రీ ఎస్. రామలింగం, రెండవ నేరంలో శ్రీ సూర్యాసుల సుబ్బారావూ వాదించారు. (స్వ. వి.)

మెక్‌మాహన్ రేఖకు కమ్యూనిస్టుల ఆమోదం

లడక్ విషయమై సందిగ్ధావస్థ

న్యూఢిల్లీ, నవంబరు 8: పాతికమంది సభ్యులు కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం భారత-చైనా సరిహద్దు వివాదం మీద ఒక చిత్తు తీర్మానాన్ని ఇప్పటికి ఆమోదించింది. ఈ వివాదంలో జాతీయవాదులుగా వ్యవహరించాలన్న శ్రీ డాంగే ప్రభృతుల వాదనను ఈ తీర్మానం సమర్థిస్తున్నందున, ఇది ఆయనకు అఖండ విజయముగా భావిస్తున్నారు. నవంబరు 10-వ తేదీన మీరట్‌లో సమావేశం కానున్న 101 మంది సభ్యులలో కూడిన పార్టీ జాతీయ సంఘంలో ఇక దీనిని గురించి చర్చ జరుగుతుంది. ఆ పిమ్మటనే ఈ తీర్మానాన్ని పత్రికలకు విడుదల చేస్తారు.

శ్రీ డాంగే ప్రభృతులు వాదించినట్లుగా, మెక్‌మాహన్ రేఖను చైనా భారతదేశాల మధ్య సమాజమైన తూర్పు సరిహద్దుగా గుర్తించాలని ఈ తీర్మానంలో కమ్యూనిస్టు పార్టీ సూచిస్తున్నట్టు సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది.

అయితే ఉత్తరాన లడక్‌లో "పరిపాలనా సంబంధమైన వాస్తవిక పరిస్థితులను" పరిగణించాలని, ఉభయులకు ఆమోదకరమైన హద్దులను నిర్ణయించుకోవాలని కూడా ఈ తీర్మానం సూచిస్తున్నదట. నిర్జనంగా వున్న ఈ హద్దులోని పరిస్థితి "తికమక"గా వున్నందున పార్టీ స్పష్టమైన ప్రకటన చేయలేక పోతున్నట్టు పార్టీ ప్రతినిధి ఒకరు అన్నారు: లడక్‌లోకి కమ్యూనిస్టు చైనావారు రోడ్డు వేసినంతవరకు అక్సాయిచిన్ ప్రాంతాన్ని భారతదేశం వదులుకోవాలని శ్రీ పి. సి. జోషీ ప్రభృతులు వాదించిన ఫలితంగా ఈ తీర్మానంలో ఈభాగం ఇలా తయారైనదని తెలుస్తున్నది.

సరిహద్దు సంఘటనలు జరిగినప్పటికి భారత విదేశీనీతిలో మార్పువుండదని ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనకు ఈ తీర్మానంలో కమ్యూనిస్టు పార్టీవారు తమమద్దతు ప్రకటించారట: భారతదేశ భౌగోళిక సమైక్యతను కాపాడుకొనడంలోను, రక్షించుకొనడంలోను ప్రభుత్వాన్ని తాముపూర్తిగా బలపరచగలమనికూడా హామీయిస్తున్నదట.

సరిహద్దు వివాదాలు త్వరితంగా పరిష్కరించుకొనడానికి భారతప్రధాని శ్రీ నెహ్రూ, చైనాప్రధాని శ్రీ చౌ-ఎన్-లై సమావేశం కావాలనికూడా ఈ తీర్మానం సూచిస్తున్నదట; అయితే ఈ చర్చలకు ముందుగా ఎవ్వరు చొరవ తీసుకోవాలి? చర్చలకుముందు కమ్యూనిస్టుచైనా సైనికులు ఆక్రమించిన ప్రాంతాలను ఖాళీ చేయాలా లేదా అనే సమస్యలమీద ఈ తీర్మానంలో స్పష్టమైన సూచనలు లేవని తెలుస్తున్నది.

ముందు వైదొలగాలి: తరువాతనే చర్చలు

హర్ద్వార్, నవంబరు 8. హర్ద్వార్ కమ్యూనిస్టు కార్యకర్తలు సమావేశమై చైనా లేచ్చిన సరిహద్దు వివాదంపై భారతప్రభుత్వ విధానాన్ని పూర్తిగా బలపరుస్తూ తీర్మానించారు. కమ్యూనిస్టు పార్టీ కలకత్తా తీర్మానం "పూర్తిగా తప్పు"గా వుందని, శ్రీ డాంగే వాదన సమంజసం, సమర్థనీయం అని వివరించారు. భారతదేశ సరిహద్దులను కమ్యూనిస్టుచైనాఅతిక్రమించిందని, ఇది తప్పకుండా దురాక్రమణ అని, దానిని అలాగే పరిగణించాలనికూడా ఈ తీర్మానంలో వివరిస్తూ "చర్చలకు అంగీకరించడానికిముందు చైనీయులు ఆక్రమించిన భాగాలనుంచి వైదొలగితీరాలని" భారతప్రభుత్వం పట్టుపట్టాలని కోరారు. ఇలాంటివరతులు వుండరాదని పార్టీచేసిన కలకత్తా తీర్మానం నిరాకరించలని సూచించారు.

భారత భూమినుండి వైతొలగితేనే చర్చలు

శ్రీ అశోక మెహతా వివరణ

బొంబాయి, నవంబరు 8: ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ అశోక మెహతా ఉత్తర బొంబాయి ప్రజాసోషలిస్టు సంఘం వారు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చైనా కేవలం బలదర్పంతో వ్యవహరిస్తున్నదన్నారు. కమ్యూనిస్టు చైనా సైనికులు ఆక్రమించిన ప్రతి అంగుళం భారత భూభాగం నుంచి వైదొలగి నప్పుడేదానితో సమాలోచనలు ప్రారంభించాలన్నారు. ఒక వైపున మన ప్రాంతాలను ఆక్రమించి, తుపాకులను గురిపెట్టి చూపుతున్నంతవరకు రాజీ సమాలోచనలనేవి వుండరాదన్నారు.

చైనాకు సమితిలో సభ్యత్వమివ్వాలని భారతదేశం ఒక వైపున వాదిస్తూ వుండగానే, చిత్తి పడ్డితో చైనా స్నేహాన్ని అభిలషిస్తు వుండగానే చైనా కమ్యూనిస్టులు లడక్‌లో మన ప్రాంతాలను అన్యాక్రాంతం చేసి, మన పోలీసులను వధించడం దారుణంగా వుందన్నారు. భారతదేశం బలహీనమైనదని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సరిహద్దుల్లో తనకు తీవ్రమైన ప్రతిఘటన వుండదని బహుశా కమ్యూనిస్టు చైనా తలంచి ఇలాచేసి వుండవచ్చునన్నారు. కనక నే దేశంలో ప్రజల భావాలను,అభిప్రాయాలను ప్రకటింపజేయడం ద్వారా నెహ్రూ ప్రభుత్వం అనుసరించే బలహీనపు విధానాలను మార్పు చేయించాలన్నారు. వచ్చే శీతాకాలంలో తన సైన్యాలు హిమాలయాలు హద్దుల్లో వుండగలవని చెప్పడం ద్వారా కమ్యూనిస్టు చైనా తనకు భారత భూభాగాలనుంచి వైదొలగటమనే అభిప్రాయం లేదని స్పష్టంగా సూచించిందన్నారు. ఈవిధంగా అది తనబలదర్పాన్ని సూచిస్తున్నదని అంటూ ఇలా వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రజలు సమైక్యంగా వుండాలన్నారు. చైనా సైన్యాలు ఆక్రమించిన 4,000 చదరపు మైళ్ళనుంచి, వానిని గెంటి వేయులిగిన శక్తి సామర్థ్యాలు భారత సైన్యానికి కలవని, అయినప్పటికి ప్రజలు సమైక్యంగా తమ భావాలను ప్రభుత్వానికి స్పష్టం చేయాలని కోరారు.

భారతి కమ్యూనిస్టుపార్టీ కేవలం పిరికితనంతో వ్యవహరిస్తున్నదని, కమ్యూనిస్టులు భారతీయులే నా, వారి మనస్సు,భక్తి సురోకచోట వున్నందు నే వారి ధోరణి ఇలా వుందన్నారు. పూర్వం రష్యాపట్ల భక్తిరోసు, ఇప్పుడు చైనామీద అభిమానంతోను కమ్యూనిస్టులు మాతృదేశానికి ద్రోహం చేశారన్నారు.

ప్రజాసోషలిస్టు పార్టిలో చీలికలు లేవని, అయితే అది ప్రజాస్వామ్య పక్షం కనక దాని సభ్యులకు భావప్రకటన స్వాతంత్ర్యం కలదన్నారు. చర్చలను స్వేచ్ఛగా జరుపుకొని, చివరకు ఏకగ్రీవమైన తీర్మానాలను అది చేసి, అనలు జరపగలదనికూడా వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ఇలా భావాలను నిర్మొహమాటంగా ప్రకటించడమనేది లేదని, ఎవ్వరో ఒకరుచెప్పడం, అందరు తలలు వూపడం జరుగు తున్నదన్నారు.

ఇక కమ్యూనిస్టు పార్టీలో చర్చలు రసవత్తరంగా జరుగుతాయని అంటూల్లలోపల ఏమి జరిగింది ఎవ్వరికీ తెలియదని అన్నారు.

కేరళ ఎన్నికలు

20 స్థానాలకు

ఆర్. ఎస్. పి. పోటీ

క్విలాన్, నవంబరు 7: రాష్ట్రశాసన సభకు జరుగనున్న ఎన్నికలలో 20 నియోజక వర్గాలలో అభ్యర్థులను నిల్పాలని రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నిర్ణయించుకున్నది.

ఈ నిర్ణయంవల్ల, కాంగ్రెసు ఈ పార్టీకి కేటాయించిన 10 సీటులను వీరు తిరస్కరించినట్లు అయింది.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రతినిధులు ఎన్నికల సందర్భంలో సంప్రదించుకొనవలసిన విధానాన్ని గూర్చి చర్చించుకున్నప్పుడు వచ్చిన ఈ నిర్ణయాన్ని పార్టి కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీనివాస్ నాయర్ ఒక బహిరంగ సభలో వల్లడించారు.

స్థానాల పంపిణీ విషయమై కాంగ్రెసు, పి. ఎస్. పి. ముస్లిమ్ లీగ్‌లు అనుసరించిన వైఖరిని శ్రీ నాయర్ విమర్శించారు. కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నిర్వహించిన పాత్రను విస్మరించటం జరిగిందన్నారు. శాసనసభలోని మొత్తం 126 స్థానాలలో తనపార్టీ 10 స్థానాలు మాత్రమే కోరిందనీ, కాని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కేటాయించిన 10 నియోజక వర్గాలలో కొన్నింటిలో తనకు బలంలేదనీ చెప్పారు. ఈ పరిస్థితులలో పార్టీ ప్రతినిధులు 20 నియోజక వర్గాలలో అభ్యర్థులను నిల్పాలని నిర్ణయించారని ఆయన తెల్పారు.

శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌కు అస్వస్థత

ప్రమాదం లేదని వైద్యుల ప్రకటన

న్యూయార్క్, నవంబరు 9: నిన్న స్వదేశానికి బయలుదేరవలసిన భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అస్వస్థతవల్ల తమ ప్రయాణాన్ని కొద్ది రోజులవరకు వాయిదా వేసుకోవలసి వచ్చింది.

వారి పరిస్థితి ఏమీ ప్రమాదకరంగా లేదనీ, రెండురోజులపాటు ప్రయాణం చేయవద్దని వైద్యుల ఇచ్చిన సలహాపై మంచం విడుచుటలేదనీ నిన్న సాయంత్రం తెలిపింది. కాని శ్రీ మీనన్ మాత్రం రేపే న్యూయార్క్ నుంచి బయలుదేరి ఢిల్లీ ఉంటుందని ఆశించారు.

సమితిలో భారతప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరిస్తున్న శ్రీ కృష్ణమీనన్ గత మూడురోజులుగా అస్వస్థులుగా ఉంటున్నారు. వారి సాంతి వైద్యుడు డా॥ విలియం హెల్లర్. మరొక వైద్యుడు నిన్న వారి ఆరోగ్యం ఆరోగ్యాన్ని పరీక్షించి ఇంజెక్షన్ ఇచ్చారు.

3

కో ఆపరేటివ్ సూపర్వైజర్ల పరీక్షా ఫలితాలు

రాజమండ్రి, నవంబరు 5. ఆంధ్ర రాష్ట్ర సహకారసంఘం ఆధ్వర్యాన 1959 మే లో రాజమండ్రి, అనంతపురం కేంద్రాలలో జరిగిన కో ఆపరేటివ్ సూపర్వైజర్ల పరీక్షలలో ఈకింది అభ్యర్థులు కృతార్థులైనారు.

రాజమండ్రి

మొదటితరగతి

816 818 823 825 826 832 846 849 857 860 888 905 914 917 928 937 938 942 944 954 962 963 964 977 991 993.

రెండవ తరగతి

812 814 815 817 819 821 822 827 టు 830 835 837 38 840 టు 845 847 848 850 టు 854 856 858 859 861 టు 863 865 867 868 872 876 టు 882 884 టు 887 889 టు 897 899 9 8 910 911 913 915 916 918 టు 922 925 927 931 934 టు 936 940 941 943 947 టు 951 957 టు 961 966 టు 976 979 980 982 టు 989 992 994 టు 998 *1163.

I, II పార్టులలో కృతార్థులు *1170.

I, III పార్టులలో కృతార్థులు

813 31 33 34 36 39 64 66 69 70 71 73 74 75 98 900 1 2 3 4 7 9 24 25 28 29 30 32 39 46 52 56 65 78 90 1162.

II, III పార్టులలో కృతార్థులు : 855 943 945.

మొదటిపార్టులో కృతార్థులు : 1166 68 69 72 80 84 85 87 88 89 90 91 92 1194.

II పార్టులో కృతార్థులు

*1171 *75 *79 *95 *98 *99 *1200 *1 *3 *4 *10 *11 *18 *19 *21 *1228.

III పార్టులో కృతార్థులు

820 24 83 906 12 55 81 1163.

అనంతపురం

మొదటి తరగతి : 1013 16 17 25 27 46 57 70 77 87 95 1107 20 23 1127.

రెండవ తరగతి

999 1007 1010 1011 1012 1014 1015 1019 1021 1023 1024 1025 1028 1029 1032 టు 1037 1040 టు 1045 1047 1048 1049 1051 1054 1055 1056 1058 టు 1062 1064 1066 1068 1071 1073 1075 1076 1078 1080 టు 1086 1088 1089 1090 1092 1093 1094 1096 టు 1100 1102 1104 1105 1106 1110 1114 టు 1118 1121 1125 1126 1128 టు 1136 1139 1140 1141 1145 టు 1154 1156 టు 1160 *1230.

I, II పార్టులలో కృతార్థులు

1236 1244 1246 1247 1248.

I, III పార్టులలో కృతార్థులు

1008 1009 1020 1022 1030 1038 1039 1050 1052 1063 1065 1067 1069 1079 1101 1108 1108 1109 1111 1112 1113 1119 1122 1142 1143 1144 1155 1161 *1227 1331.

I పార్టులలో కృతార్థులు

1072 1091 1137 1138 *1228 1233 *1234 *1235 *1237 *1238 *1239 *1240 *1241 *1242 *1243 *1245 *1249 *1250 *1251 *1254 *1256 1*259 *1264 *1266 *1267 *1268 *1269 *1270 *1271 *1272.

II పార్టులో కృతార్థులు

*1274 *1276 *1278 *1279 *1280 *1282 *1284 *1285 1288.

III పార్టులో కృతార్థులు

1018 1053 1074 1232 *1261 1262.

* గుర్తు నంబర్ల అభ్యర్థులు సప్లిమెంటరీ అభ్యర్థులు.

అమరజీవి పొట్టి శ్రీరాములు: జోహార్లు

ఢిల్లీ ఆంధ్రసంఘం సభలో

న్యూఢిల్లీ, నవంబరు 7: ఢిల్లీ ఆంధ్ర సంఘం అధ్యర్యాన కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో 1 వ తేది ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవం జరిగింది. సభికుడు పీఠంకోరు వ్యాయామార్థి శ్రీ కోకా సుబ్బారావు అధ్యక్షతన వహించి అమరజీవి పొట్టి శ్రీరాములకు జోహారు లర్పించారు. ఆంధ్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కోదండరామయ్య స్వాగతం చెప్పారు. అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి, డాక్టరు భాగవతుల విశ్వనాథ్, శ్రీమతి కొమ్మేశ్వరమ్మ కుప్పుస్వామి, ఆంధ్రసంఘం అధ్యక్షులు శ్రీమతి కొత్తిరఘురామయ్య ప్రభృతులు సభకు వచ్చారు.

దేశభక్త శ్రీ కొండా వెంకటప్పయ్య శతజయంతి సభకు నాగేశ్వరరావు, ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ప్రభృతి ఆంధ్రనాయకులకు శ్రీ పత్తివారాయణ రాజు జోహారులర్పించారు.

తెలుగుదేశంలో పంచాయతీలు నేడు యుద్ధరంగాలుగా మారుతున్నవంటూ ఇదేనా పరిపాలనా వికేంద్రీకరణ విధానమని శ్రీ బసవపున్నయ్య విమర్శించారు.

శ్రీ ఓ. పుల్లారెడ్డి, శ్రీమతి కొమ్మేశ్వరమ్మ ప్రసంగించిన తరువాత ఆంధ్ర సంఘం సహాయ కార్యదర్శి శ్రీ చాగంటి సుందరరావు వందనసమర్పణ చేశారు.

ఆ తరువాత 'కుక్కపిల్ల దొరికింది' అనే నాటక ప్రదర్శన జరిగింది.

కాకినాడ మున్సిపల్ కౌన్సిలుకు శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షుడుగా ఎన్నికయిన సందర్భంలో తీసిన ఛాయా చిత్రం.

'శ్రీ కురుగంటి మృతి తెలుగు సాహిత్యానికి తీరని లోటు'

రాజధానిలో రచయితల, సాహితీపరుల సంతాపం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 7: కీ. శే. సీతారామయ్య పదేళ్ల పారిభాషిక పదకోశంవంటివారు. విజ్ఞానశాస్త్రములు, ఆంధ్ర పారిభాషిక పదకోశసంఘ ఉపసంఘ సమావేశాల్లో వారు రానిరోజున పని నడచేదిగాదు. వారు రాకుండా ఇకముందు ఎలా పని చేసుకోగలమో తెలియదు. చదువుకున్నవారుశిష్యులను చదివించినవారు, గురువును వారించినవారు. వారు దైన్యంగా జీవించలేదు, ఆయాసంతో మరణించలేదు. ఆ శుభమరణం ఆయన గుణగణాలను చెప్పక చెప్పుతుంది" అని పారిభాషిక పదకోశసంఘ సభ్యులు సమాచార పౌరసంబంధ శాఖాధికారి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి నిన్న రాత్రి వేమనాంధ్రభాషా నిలయంలో శ్రీ చివుకుల అప్పయ్యశాస్త్రి అధ్యక్షతన జరిగిన సంతాపసభలో అన్నారు.

సభకు నగరంలోనివిలువుగల సాహితీప్రముఖులు హాజరయారు. శ్రీ సీతారామయ్య రచించిన గ్రంథాలు, వ్యాసాలు, ముద్రితములు, అముద్రితములు అన్నింటినీ సంపాదించి, సంపూర్ణ గ్రంథావళి ప్రకటించాలని సభలో పలువురు సూచించారు. ప్రజ్ఞనిధులైన రచయితలు, కళాకారులు, ఒకరొక్కరే ఈ లోకం వీడిపోతున్నారని, రాజధాని నగరంలో కీర్తిశేషులైన ప్రతిభావంతుల చిత్రపటములు ప్రదర్శించి ఒక మందిరం ఏర్పాటుచేయడానికి, ప్రజాప్రభుత్వం పూనుకోవాలని ప్రజలు ఈ కార్యక్రమం నిర్వహణకు ప్రోత్సాహం ఇవ్వాలని ఉపన్యాసకులు పలువురు సూచించారు.

సీతారామయ్యగారి మహాన్మృతికి రాజధాని నగరంలోని పలువురు రచయితలు, కళాకారులు తమ సంతాపం నెలిబుచ్చారు. గురువారం సాయంత్రం సవ్యసాహితీసమితి కార్యవర్గం శ్రీ బోయి భీమన్న అధ్యక్షతన సమావేశమై శ్రీ సీతారామయ్య మృతి తెలుగు సాహిత్యానికి తీరనిలోటు కల్పించినది. ఆయన అండదండలవల్ల అభివృద్ధి గాంచిన సమితికి అది ప్రత్యేక బాధాకరమని, సంతాపాన్ని వెల్లడిస్తూ తెలుగు సాహిత్య రంగంలోను, స్వతంత్ర పోరాటంలోను ఆయన వహించిన పాత్రను ఉద్గడిస్తూ తీర్మానం చేసింది. గురువారం వానాక్ రాంధిగవాక్‌దాసు పెద్దన్న కళాశాల ఉపాధ్యాయ విద్యార్థివర్గం సమావేశమై ఒక తీర్మానం చేసింది. నిన్న నాంపల్లిలోని బాలికా మాధ్యమిక పాఠశాల ఆయన మరణానికి విచారసూచకంగా పాఠం ప్రకటించింది. పాఠశాల నిర్వాహక కార్యవర్గసభ్యులు ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తమ సంతాపం ప్రకటించారు. నిన్నరాత్రి గం 9-15 లకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుంచి ప్రసంగిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ప్రధానాచార్యులు శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం కీర్తిశేషునికి నివాళులర్పించారు.

నిన్నరాత్రి వేమనాంధ్ర భాషా నిలయంలో జరిగిన సంతాపసభలో ప్రసంగిస్తూ ఆంధ్రరచయితల సంఘం కార్యదర్శి శ్రీ బి. రామరాజు ఇలా అన్నారు.

"వేమనాంధ్ర భాషా నిలయంలో ఆయనలేకుండా జరగే మొదటి సమావేశమిది. ఆయనగురించి జరుపుకుంటున్నాం. మహా పండితుడుగా, పరిశోధకుడుగా, నిమర్షకుడుగా, యావదాంధ్రావనికి పన్నె లెచ్చిన వాడాయన. తన్ను తాను సంభాళించుకుని, జీవితంలో చివరిదాకా పోరాడిన వ్యక్తి. పారిశ్రామిక జీవిగా తాను జీవితంలో వెలిగి, ఇతరుల జీవితాలను వెలిగించిన వ్యక్తి. నిరర్థ. నిష్పాక్షిక విమర్శకుడు. మరో రెండు గంటలకు మరణిస్తారన్నంత వరకు సంస్కృతి తాళపత్ర గ్రంథ పరిష్కార కార్యక్రమంలో మునిగితేలుతూ పనిచేస్తున్నారు. ఆంధ్ర రచయితల సంఘం పక్షాన వారికి నివాళులర్పిస్తున్నాను."

సవ్య సాహితీ సమితి అధ్యక్షులు శ్రీ బోయి భీమన్న కీర్తిశేషుని సాహితీసేవ జరగవ్వదితమని. హృదయవైశాల్యం కలిగిన మహామహునిగా ఆయనకు నివాళు లర్పించుతానని అంటూ ఇలా అన్నారు.

"సీతారామయ్యగారి మృతి సాహితీపరులందరికీ దుఃఖహేతువు. అఖిలభారతి తెలుగు రచయితల సమావేశం వచ్చే ఫిబ్రవరి నెలలో ఏర్పరుస్తున్నాం. ఆ సందర్భంలో వారికి సన్మానం చేయాలని తలపెట్టాం. అది జరుక్కుండాపోయింది. ఈ విధంగా అన్నివిధాల అభివృద్ధికి దోహదంచేసిన వారిని నిజాయితీగల వ్యక్తులకు ప్రపంచం సన్మానం చేయగు. అందువల్ల వారికెట్టి సన్మానాలు జరుగలేదు. వారి గ్రంథాలను చదివి వారి ఆదర్శాలను మనం అవలంబించగలిగితే, అదే వారికి సన్మానంచేయటం."

"వ్యాసుడు, వాల్మీకి, చెప్పినదానిని సామాన్యులకు అర్థమయ్యే భాషలో చెప్పగలగడం తప్ప రచయితలెవరూ చేసేది లేదు. రచయితలు ముఖ్యంగా వ్యక్తంచేయవలసింది మానవత్వం. సాహిత్యాన్ని పూలబాటగా రూపొందిస్తామన్న రచయితలు పలువురిలో ఈ మానవత్వం కనపడకపోవడం మనం చూస్తూనే వున్నాం. సాహితీపరులంగా కంటె కూడా హృదయవైశాల్యం కలిగిన మహామహుడుగా సీతారామయ్యగారిని నేను జ్ఞాపకం వుంచుకుంటాను. ఆయన హృదయం అమృతప్రాయమైనది. అది మెత్తని గులాబి పువ్వు వంటిది. ఏ విధమైన పంకుచిత భావానికి దానిలో స్థానం లేదు. విశ్వ సాహితీ సమితి పక్షాన వారికి నివాళు లర్పిస్తున్నాను."

"శ్రీ సీతారామయ్య జీవితంలో ముఖ్య ఘట్టాలను ఆయన గ్రంథ రచన పద్ధతిని, శ్రీ పిల్లల మర్రి హనుమంతరావు వివరించారు. శ్రీయుతులు ఆత్మకూరి గోవింద రాజాచారి, యశ్విత్తి విద్వాన్. కీర్తిశేషునితో తమకుగల సాన్నిహిత్యాన్ని పురస్కరించుకుని కొన్ని సంఘటనలు వివరించారు. అధ్యక్షులు శ్రీ అప్పయ్యశాస్త్రి, సీతారామయ్యగారి 'సంపూర్ణ గ్రంథావళి' ప్రకటించే యత్నానికి తమ హర్షాన్ని ప్రకటించి యథోచితంగా తాను సహకరిస్తానని వాగ్దానం చేశారు.

సంతాప తీర్మానం చదవబడిన మీదట, సభ్యులు రెండు నిముషాలు నిశ్శబ్దంగా నిలబడి కీర్తిశేషునికి స్మృత్యంజలి ఘటించారు.

లంకలో ఎన్నికలు

వెంటనే జరపేదిలేదని

దహనాయకే ప్రకటన

కొలంబో, నవంబరు 7: లంక ప్రధాని శ్రీ దహనాయకే నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ దేశంలోని రాజకీయ ప్రతిపక్షాలు కూడావిడిచేసే వెంటనే ఎన్నికలు జరిగేటట్టు తినను తొందర పెట్టలేదని స్పష్టం చేశారు. పార్లమెంటులో వోటమి సంభవించినతరువాతనే ఎన్నికలను తాను తెచ్చిపెట్టేది లేదన్నారు. మామూలుగా 1961 ఏప్రిల్ లోగాని లంకలో ఎన్నికలు జరగవు.

వెంటనే ఎన్నికలవల్ల ప్రతిపక్షాలకు వచ్చేవచ్చేదేమీ లేదు కనక అలా కోరుతూ వుంటారని, అధికారంలో వున్నతను దేశభద్రతను సుస్థిరతను మనస్సులో వుంచుకొని వ్యవహరించాలని అన్నారు: పార్లమెంటులో వోటమి సంభవిస్తే తప్పక ఎన్నికలు జరిపించగలవని అంటూ ఈలోగా ప్రజలు వివిధ పక్షాల విధానాలను ప్రశాంతంగా అవగాహనం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. లంక పత్రికలన్నీ తినకు వ్యతిరేకంగా వున్నాయని డడ్లీ సేనానాయకే పార్టీ (సేవలిస్టు పార్టీ) ప్రభుత్వాన్ని అవకోగుతున్నాయని కూడా వివరించారు.

టిక్కెట్ లేకుండా విద్యార్థుల ప్రయాణం

రైల్వేలమంత్రి హెచ్చరిక

తిరుపతి, నవంబరు 6: టిక్కెట్ లేకుండా ప్రయాణాలుచేసే విద్యార్థులు దేశానికి చాలా హాని చేస్తున్నారని, అటుపంటి అక్రమ ప్రవర్తన మానుకుని నడవడికి సంబంధించిన ఒక నియమావళిని రూపొందించి, స్వచ్ఛందంగా అమలు పరచాలగాలని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగ్జీవనరాం నేడు విజ్ఞప్తి చేశారు. నేటి విద్యార్థులే రేపటి రైల్వే మేజస్ట్రేట్లు కావచ్చునన్న విషయాన్ని మరిచిపోరాదనికూడా హెచ్చరించారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులసమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ జగ్జీవనరాం ఇంకా ఇలా అన్నారు.

ఈ ప్రాంతంలో ఇటువంటి పనులు విద్యార్థులు చెయ్యవంగుకు చాలా సంతోషం. కాని ఇతర ప్రాంతాలలో ఇలా అల్లర్లు జరుగుతున్నాయి. ఇది విచారకరం. మనం సోషలిసు వ్యవస్థస్థాపనకు నడుం బిగించాం. కనీసం ధర్మ, రాజకీయ, శాస్త్ర విద్యార్థులయినా ఈ పంగతి బాగా తెలుసుకునే ఉంటారు. దాన్ని గురించి కొద్దో గొప్పో అర్థం చేసుకుని ఉండవచ్చు."

"హిందూ సమాజంలో వర్ణధర్మాలు ప్రజలను విభజించాయి. పుట్టుకనుబట్టి మర్యాద ఇవ్వబడ్డారు. తరువాతి హోదా, డబ్బు ఒట్టి గౌరవిస్తున్నారు. అదేలా సంపాదించారు? అన్నది అక్కర్లేదు! పుట్టుకగురించి మన చేతుల్లో ఏమీ లేకపోయినా, సంపద విషయమైనా కొన్ని అదుపాజ్ఞలు విధించవచ్చు. అందుకే ఆవడి కాంగ్రెసు పోలిసీలు వ్యవస్థ ధ్యేయంగా ప్రకటించింది. ప్రజలు ఈ లక్ష్యానికి అనుగుణంగా దృక్పథాలను మార్చుకోగలగాలి."

"అర్హత, ప్రజ్ఞగల అనేకమంది పేద విద్యార్థులు ఉన్నతవిద్యకు నోచుకోలేదు. డబ్బు వున్నవారికే అవకాశాలున్నాయి. కాని రష్యాలో అందరికీ సమానంగా అవకాశాలిస్తారు. పూర్వం గురుకులాలు కూడా ఇలాగే వ్యాయంగా వ్యవహరించేవి. సమానత్వం అంటే డబ్బులో కాదు! అవకాశాలలో, హోదాలు పొందటంలో నని."

"రైల్వేలు దేశానికి చాలా ముఖ్యమైనవి. ప్రమాదాలు ప్రమాదవశాత్తు జరిగేవే కాని ఎవరూ కావాలని తెచ్చిపెట్టరు. బాధ్యులైన వారు కూడా మనుష్యులే. వారి పనిలోకూడా ఏవో లోటుపాట్లు వుంటాయి. రైల్వే ఉద్యోగులు కూడా సమాజంలోని వారే నని ప్రజలు గ్రహించాలి."

"తృతీయ ప్రణాళికలో రైలు మార్గాల నిర్మాణంకోసం కేటాయింపు గురించి ముందుగా రాష్ట్రాలను సంప్రతించడం జరుగుతుంది. ప్రయాణికులకు ఇంకా ఎక్కువ సదుపాయాలు కలిగించే ప్రయత్నాలు చేస్తున్నాం."

తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి

తిరుపతి, నవంబరు 4: దక్షిణరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ మూర్తి వెంటరాగా రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇవాళ్ళ ఇక్కడికి వచ్చారు. "వెంకటేశ్వర పేద, దిక్కులేని పిల్లల" కేంద్రాన్ని పొద్దున కేంద్రమంత్రి చూచారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయాల శాఖ మంత్రి శ్రీ ఎ. భీమసంతిరావు ఇదివరకే ఇక్కడికి వచ్చి మకాం చేస్తున్నారు. కేంద్ర మంత్రితో తిరుమల దేవాలయానికి తిరుపతిలోని దేవస్థానం తాలూకు, సంస్థల మంత్రి శ్రీ భీమసంతిరావు, దేవస్థానం కార్య నిర్వహణ ఉద్యోగి శ్రీ సీ. అన్నారావుకూడా వెళ్ళారు.

రేపటంటే మంచి హైదరాబాదుకు నేరుగా ఒక రైలు నడిపించవలసినదిగా కోరుతూ తిరుపతి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. మునిరెడ్డి విజ్ఞప్తిని కేంద్ర మంత్రికి సమర్పించారు. తిరుపతి రైలుస్టేషన్ చేరవలో రైలుమార్గానికి ఇరువైపులా ఉన్న దేవస్థానం తాలూకు స్థలాలను కలిపి మార్గం వేయించవలసినదిగానూ, స్టేషను ప్లాట్‌ఫారాలను ఇంకో వందగజాలు విస్తృతం చేయించవలసినదిగానూ, రేపటి గుంటనుంచి తిరుపతి దాకా పెద్ద రైలు మార్గాన్ని పొడిగించేయేర్పాటు చేయించవలసినదిగా కూడా విజ్ఞప్తిలో కోరారు. తిరుపతి స్టేషనులో విశ్రాంతి గదులను కట్టించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యుడు శ్రీ ఆర్. వాదమునిరెడ్డి, శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ కె. ఆదికేశవులునాయుడు కేంద్రమంత్రిని కలుసుకొని పూలదండలు వేశారు. తిరుపతినుంచి పాపనాశి జలపాతానికి వెళ్ళేరోడ్డును కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తనిఖీచేశారు.

లక్ష్మీ భవన్ అనెక్సీ

శ్రేష్ఠమైన శాకాహార భోజన, విశ్రాంతి భవనము

6642, రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్

ఫోన్: 74202. Saba

ఆగ్నేయ రైల్వే

తేదీ 1-12-59 నుండి 31-12-1960 తేదీవరకు గార్డన్ రీచ్, ఖరగ్‌పూరు, ఆద్ర, బిలాస్‌పూరు, వాల్తేరునందలి రైల్వే ఆసుపత్రులకు పథ్యపు ఆహారమునకై సోర్సు సప్లయి చేయుటకు, ఒక్కొక్క ఆసుపత్రికి వేరువేరుగా, నిర్ణయించిన ఫారములో సీలువేసిన టెండర్లు దాఖలు చేయుకోరబడుచున్నవి.

డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, ఆగ్నేయరైల్వే గార్డన్ రీచ్, ఖరగ్‌పూరు, ఆద్ర, బిలాస్‌పూరు, వాల్తేరు, వార్ల ఆఫీసులో యిందుకై నియమింపబడియున్న సీలువేసిన పెట్టెలో ఒక్కొక్క ఆసుపత్రి కంట్రాక్టుకు వేరువేరుగా టెండర్లు 1959 నవంబరు 25 తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా పోస్టు చేయవలెను. సరిగా అదేదినము మ॥ 3 గంటలకు బహిరంగముగా టెండర్లు తెరువబడును. సీలువేసిన కవర్లు టెండరు పెట్టెలో వేయుటకుమందు, వానిపై "ఆసుపత్రి పథ్యపు ఆహారము సప్లయికి టెండర్లు" అని వ్రాయవలెను.

టెండరు పరతుల వివరముతోనున్న టెండరు దరఖాస్తు ఫారములు, కావలసినవారు ఒక్కొక్క కంట్రాక్టుకు, ఒక్కొక్క పెట్టుకు రు. 2 (యీ సొమ్ము తిరుగు జమరాదు) చొప్పున 'చెల్లించి, గార్డన్ రీచ్, ఖరగ్‌పూరు, ఆద్ర, బిలాస్‌పూరు, వాల్తేరునందలి డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్ల ద్వారా పొందవచ్చును. ప్రతి టెండరువంట రొక్కముగా రు. 500 చెల్లించవలెను. ఈ సొమ్మును చీఫ్ క్యాషియర్, ఆగ్నేయ రైల్వే, గార్డన్ రీచ్ వారిదగ్గర చెల్లించవలెను. విజయముపొందని టెండరర్ల డిపాజిటు తిరుగు జమ యివ్వబడును. విజయముపొందిన టెండరరు, పనిని, స్వల్పవ్యవధి నోటీసుపై 1-12-59 తేదీ నుండి ప్రారంభింపవలసి యుండునని హెచ్చరించడమైనది.

చీఫ్ మెడికల్ ఆఫీసరు.

శిక్షణ యివ్వబడును

S. S. L. C. Matriculation, H.S.C. (లేక) P.U.C. పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు, వైర్‌లెస్ ఆపరేటింగ్‌కును, టెలిఫోన్ ఆపరేటింగ్‌కు పోస్టల్ & రైల్వే, టెలిగ్రఫీసులకును, సిగ్నలింగ్‌కు, అసిస్టెంటు స్టేషనుమాస్టరుగాను పని చేయుటకు శిక్షణ యివ్వబడును. శిక్షణ కాలము 3 నెలలు. Prospectus కు 50 N.P. పంపవలెను.

Principal,
A. I. & W. I., College.
Pothurivarithota. Guntur.

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రఫీ సిగ్నలింగ్, వాకీ కమర్షియల్ వైర్‌లెస్, అసిస్టెంటు స్టేషన్ మాస్టరు కోర్సు, టెలిఫోన్ ఆపరేటర్స్ కోర్సు. వీనిలో శిక్షణపొందుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను. అర్హులు, ఎస్. ఎస్. ఎల్. సి. లేక హైస్కూల్. ఎస్. సి. పరీక్ష అయివుండవలెను. లేదా పరీక్షకు హాజరయుండవలెను. వయస్సు 25 సంవత్సరములకు లోపుగా వుండవలెను. 30 నయా పైసల పోస్టలు స్టాంపులతో దరఖాస్తు చేయండి.

Principal,
Bharath Technical Training Institute (Regd). Ramakote, Tilak Road, Hyderabad.





జలుబు, దగ్గు తగుజాగ్రత్త తీసుకొనకవాతే ఉత్తరోత్తరా ప్రమాదంగా మారవచ్చు. కాంఫోకోడి వాసకా పుచ్చుకొని దగ్గు, జలుబు మొదలకుండా చేయండి. ఇది త్రాగడానికి రుచిగా వుంటుంది. వెంటనే ఉపశమనం కలుగుతుంది.)

జండూ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్,
గోఖలే రోడ్ నార్త్, బొంబాయి-28.

Graphic 59-Z. 4

స్టాకిస్టులు: మెసర్స్ దామోదరి & కంపెనీ, 113, వయనప్పవాయక్ విధి, మద్రాసు-3.
(బ్రాంచి: నెం. 129, ఒప్పన కొరవీధి, కోయంబతూరు.



ఇప్పుడు నిర్మించండి! కావలసినంత ACC సిమెంటు

ఆంధ్ర ప్రదేశ్‌యందలి స్టాకిస్టులవద్ద క్రంటోల్ ధరలకే

దొరుకుచున్నది

మీకు కావలసినంత సిమెంటును దిగుమతి మరహరించబడిన విజయవాడలోని ఏ. సి. సి. స్టాకిస్టుల వద్దనుంచిగాని లేదా ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ నుంచిగాని మీరు తెప్పించుకోవచ్చును

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

విజయవాడలోగల మా రిజిస్టర్డ్ స్టాకిస్టులు

అలపాటి రామామూర్తి అండ్ కో., హార్డ్‌వేర్ మార్కెట్, విజయవాడ. ఫోన్: 197
బ్రాంచిలు: గవర్నర్ పేట సెంటర్, విజయవాడ. పట్టం బజార్, గుంటూరు. ఫోన్: 350
గ్రాడీపేట, 5 వ. వీధి, 1 వ. క్రాస్ రోడ్, గుంటూరు.
హెడ ఆఫీస్: హార్డ్‌వేర్ మార్కెటి, విజయవాడ.

బి. శేషగిరి రావు, విజయవాడ. ఫోన్: 248
బ్రాంచి: బి. శేషగిరి రావు. గుంటూరు.

పి. ఓబుల రెడ్డి అండ్ కో., గాంధి నగర్ విజయవాడ 2 ఫోన్: 451

నెక్కంటి వెంకట నారాయణ, 24-19-911, గవర్నర్ పేట, విజయవాడ.

కోట పుల్లయ్య అండ్ సన్సు, యేలూరుబజారు, గుంటూరు. ఫోన్ నెం. 337
బ్రాంచి: పట్టం బజారు, గుంటూరు. కెనాల్ రోడ్డు, విజయవాడ.

SISTA'S

భారతి

1959 నవంబరు సంచిక

కవితలు:

విశ్వనాథ మధ్యాక్షరాలు : శ్రీ గిరి శతకము —శ్రీ విశ్వనాథ సత్యనారాయణ
ఋషివాణి —శ్రీ భెజ్జూరి శ్రీనివాసమూర్తి
విశ్వమున విశిష్టుడెవడు? —శ్రీ సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి
విప్రయోగి —శ్రీ పాళ్ళ కృష్ణమూర్తి
కథావస్తువు పోయింది! —శ్రీ కె. బాబూరావు

వ్యాసాలు:

ఎఱ్ఱమండ భూపతి చెబోలు శాసనము—శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ
బూర్గులవారి భాషాసేవ —శ్రీ బి. రామరాజు
భారతీయ తత్త్వవిమర్శనం:
నేటి ప్రజారాజ్యాలు —శ్రీ కొటూరి వెంకటేశ్వరరావు
కోవగణపతి ఖండపల్లి శాసనము —శ్రీ తురగా కృష్ణమూర్తి
రోహిణీ చంద్రమంగళయోగము—శ్రీ రాళ్ళపల్లి గోపాలకృష్ణమాచార్యులు
త్రితీయ ప్రణాళిక: నిరుద్యోగ సమస్య—శ్రీ బులుసు వెంకటసుబ్బారావు
ప్రాకృతిభావ: శ్రీ పరవస్తువారి సేన—శ్రీ నిడుదవోలు వేంకటరావు
ద్విపదభారతము: బాలపరిస్వత్తి లోపాలు-శ్రీ కొమ్మనమంచి జోగన్యశర్మ
కథకళి సాహిత్యము —శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు
వన్నెచోడుని పద్మవలో వన్నెలు చెన్నెలు —శ్రీమతి వి. రాజేశ్వరి
సాహితీ సుగతుని స్వగతం —రామచంద్ర

కథలు:

ఘటన —శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
తుంతివ్యులు! —శ్రీ "శిండిల"

వ్యంగరచన:

మహాకవి శివయ్యగారి స్వీయచరిత్ర —శ్రీ యస్వీ జోగారావు

కలగూరగంప:

"పల్లవుల శిల్పశైలి"

గ్రంథవిమర్శనము:

వెన్నెలవాడ, రాగహృదయం, కావ్యమాల, గాంధీగీత, కైకేయి, చకోర సందేశము.

వార్తలు, మనవిమాటలు.

వెల: రు. 1-0-0

మేనేజర్, భారతి, 7, తంబుచెట్టివీధి, మద్రాసు-1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.